

# జోలాపుట్టు రోడ్లన్నీ గోతులమయం

# ప్రయాణం భయం భయం

నానా అవస్థలు పడుతున్న వాహనచోదకులు

పట్టించుకోని గుత్తేదారుడు, అధికారులు -వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

జోలాపుట్టు పంచాయతి సర్పంచ్ దొర నీలకంతం, పంచాయతి ప్రజల డిమాండ్





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 08**

గ్రామాల్లో పలు రహదారులు పాలకుల, గుత్తేదారుల నిర్లక్ష్యాన్ని నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఎక్కడి కక్కడ నూతులుల్లాంటి గోతులు ఏర్పడిన పట్టించుకునే నాథులే కరువయ్యారు. ఫలితంగా వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముంచంగిపుట్టు మండలం జోలపుట్టు కెళ్ళే ప్రధాన రహదారిలో ఉన్న 4 బ్రిడ్జిల దగ్గర భారీ గుంతలు ఏర్పడి వర్షపు నీటితో నిండి చెరువును తలపిస్తూ రోడ్డు అస్తవ్యస్తంగా తయారైందని దీంతో వాహన చోదకులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పంచాయతీ సర్పంచ్ దొర నీలకంతం, పంచాయితి ప్రజలు తెలిపారు. గురువారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ బొంద్రుగూడ నుండి జోలపుట్టు వరకు సుమారు మూడు కిలోమీటర్లు అక్కడక్కడ రోడ్లలో భారీ గుంతాలు ఏర్పడ్డాయని, రహదారి మీదున్న నాలుగు బ్రిడ్జ్ ల పైన గుత్తేదారుడు సరైన రోడ్డు నిర్మాణం చేపట్టక పోవడంతోనే రోడ్లలో భారీ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి అన్నారు. ప్రధాన రహదారిపై ఉన్న నాలుగు బ్రిడ్జిలా పై ప్రయాణం ఒక సాహసమే అన్నారు. గుత్తేదారుడు, ప్రభుత్వం స్పందించక పోవడంవల్లే ఈ దుస్థితి నెలకొందని వారు తెలిపారు. ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో జోలపుట్టు ప్రధాన కేంద్రంగా ఉండటంతో వాహన చోదకులు నిత్యము వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయాని అయితే ఈ మార్గంలో ప్రయాణించాలంటే నరకయాతన పడాల్సిన దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎడతెరిపిలేని వర్షం కురుస్తుండటం, గోతుల్లో నీరు నిలిచి ఉండటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పలుమార్లు ఈ రహదారి విషయమై గుత్తేదారుని దృష్టికి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళిన కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైన సంభందిత అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు మరమ్మతుల పనుల చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ శుక్ర, జల్ల దామోదరం, బురిడీ శ్యామో, దోర్ర రవి తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

## విధులకు హాజరుకానీ

# ఇరగాయి ఉపాధ్యాయుడు

వారానికి ఒక రోజు మాత్రమే సంతకాల కోసం హాజరు

పట్టించుకోని మండల విద్యాశాఖ అధికారులు





**అరకులోయ పెన్ పవర్ 8**

మండలంలోని ఇరగాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు ప్రతి రోజూ డుమ్మా కొడుతున్నారు. పాఠశాలలు ప్రారంభమై దాదాపు రెండు నెలలు కావస్తున్న ఇప్పటి వరకు ఉపాధ్యాయులు పాఠశాలకు రావడం లేదని తల్లి తండ్రులు తెలిపారు. పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఉపాధ్యాయుడు డుమ్మా కొడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఉపాధ్యాయులు బడికి వెళ్లకున్నా నెల నెలా వేతనం మాత్రం పొందుతున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ కు స్పందన కార్యక్రమంలో పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. పాఠశాలకు ఉపాధ్యాయుడు రాకపోవడంతో విద్యార్థులు స్కూల్ సమయంలో ఆడుకుంటున్నారని ఎలాగైతే విద్యార్థుల పరిస్థితి ఏంటని తల్లి తండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడేళ్ల నుండి ఇదే పరిస్థితి అని కనీసం పాఠశాలకు కూడా వచ్చి విద్యాబోధన అందించే పరిస్థితి లేదని గ్రామస్తులు తెలిపారు.

మండల విద్యాశాఖ అధికారికి వివరణ కోరగా గత మూడు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఎన్నిసార్లు మందలించిన తీరు మారలేదని దీనిపై పై అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామని ఆమె తెలిపారు. నెల సరి జీతాలు తీసుకుంటున్నారని విధులకు మాత్రం వెళ్లడం లేదనీ మాకు కూడ గ్రామస్తులు, తల్లి తండ్రులు పిర్యాదు చేసారని దీనిపై చాల సార్లు మందలించిన తీరు మారలేదని చెప్పారు.

## వై.సీ.పీ మునిగిపోయిన పడవ

# చరిత్రలో కలిసిపోతుంది

సభ్యుల విశ్వాసం కోల్పోయాక

మేయర్ గా ఎలా కొనసాగుతారు?

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**విశాఖ సిటీ పెన్ పవర్, ఆగస్టు 8**

వై.సీ.పీ మునిగిపోయిన పడవ అని, ఒకప్పుడు ఆ పార్టీ ఉండేదని భవిష్యత్ లో చరిత్రగా చెప్పుకుంటారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎం.వి.పి. కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జి.వి. ఎం.సి. స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పది స్థానా లకు పదింటిని గెలుచుకుని నూరు శాతం స్ట్రైకింగ్ రేట్ సాధించామని చెప్పారు. తనను కలిసిన 40 మంది కార్పొరేటర్లలో కూడా జగన్మో హన్ రెడ్డి విశ్వాసం కల్పించలేకపోయార ని, 96 ఓట్లకు గాను 66 ఓట్లు కూటమి అభ్యర్థికి రావడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. మూడింట రెండు వంతుల సభ్యుల విశ్వాసం కోల్పోయిన తర్వాత మేయర్ స్థానంలో కొనసాగడం గురించి వైసీపీ పునరాలోచన చేసుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి ఎవరైనా గెలుపు కూటమిదే, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఎవరైనా ఘన విజయం ఖాయమని జోస్యం చెప్పారు. దౌర్జన్యాల తో 30 శాతం ఏకగ్రీవాలు చేసుకున్న వైసీపీ, ప్రతిపక్ష నాయకుల నామినేషన్లు సైతం విత్ డ్రా చేయించి స్థానిక సంస్థలను గెలుచు కుందన్నారు. అదే వైసీపీ ఇప్పుడు రాజకీయ విలువలు, నైతికతల గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వంతో కలిపి నడవాలనుకుంటున్న వారే కూటమికి మద్దతుగా నిలబడుతున్నారన్నారు. వైసీపీ తమ నాయకులను క్యాంపులకు తరలిం చడాన్ని ప్రస్తావిస్తూ కూటమికి అండగా ఉండా లని నిర్ణయించుకున్న వారిని ఎవరూ ఆపలేరని చెప్పారు. వైసీపీ విధ్వంస పాలన పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్న ప్రజలు ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ఆ పార్టీపై కసి తీర్చుకున్నారని, ఎన్నికలు మరికొన్ని నెలలు ఆలస్యమైతే బంగ్లాదేశ్, శ్రీ లంకలలో మాదిరిగా ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి ఉండేవారని పేర్కొన్నారు. మేం గేట్లు ఎత్తేస్తే వైసీపీ లో ఎవరూ మిగలరు. 2019 లో 23 సీట్లతో ప్రతిపక్ష హోదా పొందిన టీడీపీ నుంచి కొందరు ఎమ్మెల్యేలను తీసుకుంటే ఆ హోదా ఉండదని శాసనసభ సాక్షిగా చంద్రబాబు నాయుడుని ఎగతాళి చేసిన జగన్మోహన్ రెడ్డి, ఇప్పుడు 10 శాతం స్థానాలు కూడా గెలుచుకోక పోయినా ప్రతిపక్ష హోదా కోరుకోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పై సభలో మాట్లాడకుండా, సీఎంగా ఉన్నప్పుడు రక్షణ కోసం నియమించుకున్న 900 మందిని తిరిగి సెక్యూరిటీగా కావాలని అడుగుతున్న జగన్ మానసిక పరిస్థితిని సమీక్షించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల్లోనే రాష్ట్రపతి పాలన డిమాండ్ చేసి జగన్ ఢిల్లీలో అభాసు పాలయ్యాడని తెలిపారు. కూటమి ప్రభుత్వం గేట్లు తెరిస్తే ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకు లు సహా ఎవరూ వైసీపీలో మిగలరని గంటా శ్రీనివాసరావు చెప్పారు. అయిదేళ్లలో అద్భుత మైన రాజధాని, కేంద్ర ప్రభుత్వ సహకా రంతో రాబోయే అయిదేళ్లలో ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని పూర్తి చేస్తామని చెప్పారు. ఆంధ్రుల జీవనాడి పోలవరాన్ని 2026కి అందుబాటులోకి తీసుకువచ్చి రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేస్తామని తెలిపారు. ఇప్పటికే కేంద్ర బడ్జెట్ లో ఈ రెండు ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించారని పేర్కొన్నారు. భోగాపు రం వరకు మెట్రో, ఎక్స్ ప్రెస్ హైవే, 12 ఫ్లై ఓవర్లు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో భోగాపురం నుంచి భీమిలి వరకు ఉన్న ప్రాంతం హైదారాబాద్ లోని గచ్చిబౌలి, మాదాపూర్ హైటెక్ సిటీలా శరవేగంగా అభి వృద్ధి చెందు తుందని గంటా తెలిపారు. విశాఖ నుంచి భోగాపురం వరకు మెట్రో రైలుతో పాటు ఎక్స్ ప్రెస్ హైవే కూడా అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు. ట్రాఫిక్ ఇబ్బందులు అధిగమించడా నికి 12 జంక్షన్లలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మిస్తామ న్నారు. బినామీల తో కొనిపించిన భూముల ధరలు పెంపు కోసం భోగాపురం ఎక్స్ ప్రెస్ రోడ్డును అనకొండలా ఇష్టమొచ్చినట్టు మెలికలు తిప్పారని పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల ఎలైన్మెంట్ లను సమీక్షించి మార్పు చేస్తామని ప్రకటించారు. నష్టపరిహారం విషయంలో బాధితులకు న్యాయం చేసిన తర్వాతే భీమిలి లో ప్రధాన రహదారులను విస్తరిస్తామని చెప్పారు. 2 లక్షల గజాలు భయపెట్టి లాక్కున్నా రు, పార్టీ ఇంచార్జీ గా ఉన్న ఒక ముఖ్య నాయకు డు భూయజమానులను భయపెట్టి విశాఖ, విజ యనగరం జిల్లాల్లో కనీసం 2 లక్షల గజాల భూములను లాక్కున్నారని తెలియజేశారు. వేల ఎకరాల అసైన్డ్ భూములను వై.సీ.పీ నాయకులు నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీ హోల్డ్ చేసుకున్నారని, ఇందులో వైసీపీ పార్టీ ఇంచార్జ్ లు, మంత్రులు, సీ.ఎం.ఓ.లోని ఉన్నతాధికా రులుగా చలామణి అయిన ఐ.ఎ.ఎస్.లు ఉన్నారని చెప్పారు. విశాఖ ఫైల్స్ పేరుతో తొందర్లోనే ఆధారాలతో సహా ఆ వివరాలు వెల్లడిస్తామన్నారు. నిజమైన బాధితులకు కూడా టీ.డీ.ఆర్ ఇవ్వాలంటే ఆలోచించేలా చేశారు, వై.సీ.పీ నాయకులు టీ.డీ.ఆర్ స్కాముల కారణంగా నిజమైన బాధితులకు టీడీఆర్ లు ఇవ్వాలన్నా ఆలోచించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ, తిరుపతి, తణుకు టీడీఆర్ ల కారణంగా సింహాచలం బి.ఆర్.టి. ఎస్. బాధితుల టీ.డీ.ఆర్ లు విడుదలకు నోచుకోలేదని చెప్పారు. దీన్ని స్పెషల్ కేసుగా పరిగణించి, టీ.డీ.ఆర్ లు విడుదల చేయాలని మంత్రి పి.నారాయణకు విజ్ఞప్తి చేసి ఒప్పించా మని వివరించారు. జగన్మోహన్ రెడ్డి తన సొంత కుటుంబ కోసం రుషికొండ ప్యాలెస్ డిజైన్ చేసుకున్నట్టుగా ఉందని, హోటల్, కన్వెన్షన్ సెంటర్ ఇలా దేనికి వినియోగించలేని విధంగా ఆ ప్యాలెస్ నిర్మాణం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.టీ.ఎస్ మాజీ చైర్మన్ కొయ్య ప్రసాదరెడ్డి, కార్పొరేటర్లు పి.వి.నరసిం హం, పిల్లా మంగమ్మ పాల్గొన్నారు.

# గిరి రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలి

మాకవరం పంచాయతీలో నీట మునిగిన పంటలను పరిశీలన

-గిరిజన సంఘం నేత నర్సింగ్ రావు పడాల్





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 08.**

ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గిరిజన రైతులు పండించిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన సంఘం నాయకుడు మఠం నరసింగరావు పడాల్ మండలంలోని మాకవరం పంచాయతీ పరిధిలో పలు గ్రామాలలో గిరిజనుల నీట మునిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రైతుల పంట పొలాలు వరద ఉధృతికి వరి నాట్లు నీట మునిగి కొట్టుకుపోయిందని ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అన్నారు. మాకవరం పంచాయతీ పరిధిలోని మాకవరం, కెందుపుట్టు, అరబీరు, సేబుగుడా, కుంబ్రిరిపడా గ్రామాలలో పర్యటించిన ఆయన గిరిజన రైతుల వరి పంట వరద ఉధృతికి కొట్టుకు పోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇవే కాకుండా మండలంలో 23 పంచాయితీల పరిధిలో గల గిరిజన రైతుల పొల్లాలో వరద ఉధృతి వల్ల వరి నాట్లు కొట్టకుపోయాయని, సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో సర్వేలు చేపట్టి నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపరిహారం అందించని పక్షంలో నష్టపోయిన రైతులతో కలిసి భారీ ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ విషయంపై మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసుబాబును పాత్రికేయులు వివరణ కోరగా మండలంలో సచివాలయ పరిధిలో తమ సిబ్బందితో పంట నష్టపోయిన రైతులను గుర్తించుటకు గ్రామాలలో సర్వే చేపట్టామని, మాకవరం పంచాయతీ పరిధిలో పంట పొలాలను పరిశీలన చేసి నివేదిక ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంట నష్ట పోయిన రైతులు ఎమ్ రాజుపడాల్, సత్యనారాయణ, అరబీరు మంగ్లాన్న, సీసా సుందరరావు, ముఖి శ్యామో తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు బలోపేతం

## వ్యవసాయ రుణాలు మంజూరు -వసూళ్ళపై ప్రత్యేక దృష్టి -జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఆగస్టు 08**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసి, సంఘాలు ఆర్థిక పరిపుష్టి సాధించే దిశగా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ జిల్లా సహకార సంస్థ అధికారులను ఆదేశించారు.జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జరిగింది.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఉన్న 22 సహకార సంఘాలూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ కొన్ని సంఘాలలో కొంతమంది సభ్యులు రుణాలు చెల్లించడంలో అశ్రద్ధ వహిస్తున్నారని,అటువంటి వాటిని వసూలు చేసే భాధ్యత వహించాలని సూచించారు. అదేవిధంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా వ్యవసాయ రుణాలు విస్తృతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎకరాకు లక్ష రూపాయలు మాత్రమె వ్యవసాయ రుణాలు ఇస్తున్నప్పటికీ రుణాలు వసూలు చేయడంలో శ్రద్ధ కనపరచక పోవడం పట్ల అసహనం వ్యక్త పరిచారు. సహకార సంఘాల పేరుతో జరుగుతున్నా మోషాలను అరికట్టాలని సూచించారు. గత 60 ఏళ్లుగా కొనసాగుతున్న సహకార సంఘాల వ్యవస్థలో ఉన్న విధానాలను మార్చవలసిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేసిన కలెక్టర్ అవకతవకలు జరిగితే చర్యలు తీసుకోవాలన్నారు.

సహకార శాఖ అధికారులు సంఘాలను స్వంతంగా భావించాలని, సహకార సంఘాల కార్యదర్శులను భాగస్వామ్యం కల్పించి వారికి తగు సూచనలు, సలహాలు అందించాలని కోరారు. జిల్లాలో నిర్మిస్తున్న 42 గోదాముల్లో పూర్తైన ఐదు గోదాములు అద్దెకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలోని అన్ని సంఘాలలో కంప్యూటరీకరణ జరగాలని ఆదేశించారు.చాలా మండలాలలో సహకార సంఘాలకు స్వంత భవనాలు లేనందున,మండల కేంద్రం సచివాలయాలలో నిర్మించిన స్టోర్ రూములను వారికి కేటాయించాలని జేసిని ఆదేశించారు.ఆయా గదులకు కిటికీ ఏర్పాటు, విధ్యుత్ సౌకర్యం, నెట్ కనెక్టివిటీ ఏర్పాటు చేసుకోవాలని సహకార కేంద్ర బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఇ.కిషాన్ ఉపజ్ నిధి కింద గోదాములకు అక్రెడిటేషన్ చేయి0చాలన్నారు.డిఆర్డిఎ కు చెందిన మహిళా సంఘాల సభ్యులకు వ్యవసాయేతర రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ కమిటీ సమావేశంలో సంయుక్త కలెక్టర్ డా. ఎం.జే అభిషేక్ గౌడ్, సహకార అధికారి ఎం.వి. రామకృష్ణం రాజు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్,పశు సంవర్ధక శాఖ అధికారి నరశింహులు,మత్స్య శాఖాధికారి శ్రీనివాస రావు, డిసిసిబి జనరల్ మేనేజర్లు శ్రీనివాసరావు, శ్రీధర్ చౌదరి, డిసిసిబి మేనేజర్లు, ఇఇ కొండయ్య పడాల్, సహకార శాఖ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఈ-పంట

# నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 8**

మండలంలోని రైతులందరూ ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి టి. మధుసూదన్ రావు రైతులకు విజ్ఞప్తి చేశారు.గురువారం చింతపల్లి లోని ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో కలసి రింతాడ పంచాయతీ దుచ్చారపాలెం రైతులతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ క్షేత్రాల్లో పరిశీలించి వ్యవసాయ యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించారు. అలాగే దేవరపల్లి పంచాయతీ మంగళ పాలెం గ్రామంలో ఐ ఎన్ డి జి ఏ పి పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించి రైతులు ప్రస్తుత వ్యవసాయ సీజన్లో పాటించవలసిన యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బయ్యపు రెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి బాల హుస్సేన్ రెడ్డి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సంగీత, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ మహేశ్వరి,ఎఫ్పిఓ కోఆర్డినేటర్ రమ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మన్యం జిల్లా ఎస్పీ పలు పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ




**కురుపాం జియ్యమ్మవలస పెన్ పవర్ ఆగస్ట్ 08**

జిల్లాలో జియ్యమ్మవలస,చినమేరంగి పోలీస్ స్టేషన్ లను మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఐపీఎస్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించేరు మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ గారు గురువారం నాడు జియ్యమ్మవలస,చినమేరంగి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా పోలీసు స్టేషన్ లోని రిసెప్షన్ కేంద్రం, రికార్డుల నిర్వహణ,ప్రాపర్టీ భద్ర పరిచే గదులు, కంప్యూటర్, సిబ్బంది విశ్రాంతి గదులును మరియు పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పలు ముఖ్యమైన రికార్డుల నిర్వహణ క్షుణ్ణంగా పరిశీలించి,రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. సిబ్బందికి కేటాయించిన విధులు,పనితీరును ఆరాతీశారు.పెండింగ్ కేసులు పై నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం,సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి గంజాయి,నాటుసారా అక్రమ రవాణాలు అరికట్టాలని,అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. స్టేషన్ చుట్టుపక్కల పరిశరాలు పర్యవేక్షిస్తూ,భద్రతా ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకొని అధికారులకి తగు సలహాలిచ్చారు. జిల్లా ఎస్పీ గారు ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సమయంలో పాలకొండ ఎస్ డి పి ఓ జి.వి. కృష్ణా రావు,చినమేరంగి సిఐ బి.మంగరాజు, జియ్యమ్మవలస ఎస్సై ఫై.అనీష్,చినమేరంగి ఎస్ఐ ఇ.చిన్నంనాయుడు మరియు సిబ్బంది హాజరు అయ్యారు.

# సికిల్ సెల్ ఎనీమియా బాధితులు తరచు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

## దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 8**

సికిల్ సెల్ ఎనీమియా బాధితులు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని,ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు.రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ,పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో దారకొండ ఆశ్రమ ఉన్నత పాఠశాల,చిన్న గంగవరం గ్రామాల్లో సికిల్ సెల్ ఎనీమియా పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళా జాతర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మాట్లాడుతూ, జన్యుపరమైన లోపం కారణంగా సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి సంక్రమిస్తుంది అన్నారు.ఈ వ్యాధి సోకిన బాధితుల్లో రక్త కణాలు కొడవలి ఆకారంలో ఉంటాయన్నారు. ఆరోగ్యవంతుడైన వ్యక్తుల్లో రక్త కణాలు 120 రోజులు తరువాత నిష్క్రమిస్తాయని, సికిల్ సెల్ ఎనీమియా బాధితుల్లో కేవలం 25 రోజుల్లోనే రక్తకణాలు నిష్క్రమిస్తాయి అన్నారు.కొత్త కణాల ఉత్పత్తి లోను తీవ్ర జాతీయం జరుగుతుందని, దీంతో బాధితుల్లో ఆవేశం, శ్వాస సంబంధమైన ఇబ్బందులు, రక్తహీనత సమస్యలు తలెత్తుతాయ్ అన్నారు.సికిల్ సెల్ ఎనీమియా బాధితులు



వైద్యుల పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. హిమోగ్లోబిన్ శాతం తగ్గితే రక్తం పెట్టడం జరుగుతుందన్నారు.వైద్యుల పర్యవేక్షణలో మందులు క్రమంగా వాడడం వల్ల బాధితులు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆమె తెలిపారు.సికిల్ సెల్ ఎనీమియా బాధితులు ఆరోగ్యం పై నిర్లక్ష్యం చేయరాదన్నారు. సికిల్ సెల్ ఎనీ మియా పై ప్రజల్లో సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈవో పోతురాజు, ఎమ్మెల్ హెచ్ పి లు నాగమణి, లోవ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బొమ్మాళిలో ఏక్రగ్రీవంగా విద్యాకమిటీ చైర్మెన్ల ఎన్నిక




**సంతబొమ్మాళి, పెన్ పవర్, ఆగస్టు 8**

మండలంలో సంతబొమ్మాళి గ్రామంలో పలు పాఠశాలలో విద్యాకమిటీ చైర్మన్లు ఎన్నిక ఏకగ్రీవంగా గ్రామపెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికైన చైర్మన్లు పాఠశాల అభివృద్ధికి పూర్తిసహకారం అందిస్తామని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చైర్మన్ గా చింతలపురి అప్పారావు, వైస్ చైర్మెన్ గా బంగారు సుప్రియ మరియు ప్రభుత్వ ఉన్నతపాఠశాల చైర్మన్ గా అల్లు భాస్కరరావు, వైస్ చైర్మెన్ గా తంగి ఉమ మరియు మండల ప్రాథమిక బిసి పాఠశాల(డిపిఇపి) పాఠశాల చైర్మన్ గా పిల్లల శాంతమ్మ, వైస్ చైర్మెన్ గా అంపలాపు సంతు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల కేంద్రంలో గల కేజీబీవీ బాలికల పాఠశాలకు యాజమాన్య కమిటి చైర్మెన్ గా బొమ్మాళి అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ గా కె ఆదిలక్ష్మి మరియు ఎం జె పి బాలురు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గా మెండ భవాని వైస్ చైర్మెన్ గా బోనెల రమ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా స్కూల్ యాజమాన్య కమిటీ ఎన్నికలు






**సంతబొమ్మాళి, పెన్ పవర్, ఆగస్టు 8.**

మండలంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి.దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోత.చైతన్య ఎన్నికల అధికారిక వ్యవహరించారు.ఈ ఎన్నికల్లో చైర్మన్ గా కొండాల భారతి,వైస్ చైర్మన్ గా బాలక.బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ ఎన్నికల అధికారిగా ఉండగా చైర్మన్ గా కర్రి గిరిబాబు, వైస్ చైర్మన్ గా తిప్పాన ధనం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జగన్నాధపురం ఎన్ పాఠశాలలో చైర్మన్గా బొమ్మాలి రామకృష్ణ వైస్ చైర్మన్గా కుప్పిలి పద్మావతి ఎన్నికయ్యారు. బోరుభద్ర హై స్కూల్ లో ఎన్నికల అధికారి బి రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికలు జరగగా చైర్మన్ గా గన్నవరపు గోవిందరావు, వైస్ చైర్మన్ గా కొత్తూరు శ్యామల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేశునాయుడుపేట పాఠశాలలో చైర్మన్ గా సిహెచ్ గౌతమి, వైస్ చైర్మన్ గా టి. శంకర్రావు ఎన్నికయ్యారు. జగన్నాధపురం ఎస్ పాఠశాలలో చైర్మన్ గా రెయ్యి స్వాతి, వైస్ చైర్మన్ గా రెయ్యి లక్ష్మి,



లక్కీవలస లో చైర్మన్గా ఎం తులసి రాణి, వైస్ చైర్మన్ గా ఎల్ శారద, తోటాడలో చైర్మన్ గా ఎర్నాగుల సాయిరాజు, వైస్ చైర్మన్ గా ఎర్నాకుల రజిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన వారు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానోపాధ్యాయులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ ప్రభుత్వానికి తన వంతు సహాయం

## లక్ష విరాళంగా ఇచ్చిన జై భారత్ నేషనల్ పార్టీ టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ బైపల్లి.

**సంతబొమ్మాళి, పెన్ పవర్, ఆగస్టు 8**

కేరళ రాష్ట్రం వయినాడ్ లో ప్రకృతి విపత్తు కారణంగా రోడ్డున పడ్డ కుటుంబాల కోసం తన వంతు సహాయంగా సంతబొమ్మాళి మండలానికి చెందిన జై భారత్ నేషనల్ పార్టీ టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ బైపల్లి పరమేశ్వరరావు గురువారం 1 లక్ష రూపాయలు, కేరళ ముఖ్యమంత్రి నిధికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆకస్మిక ప్రమాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



# నేడు దుడ్డు సత్యనారాయణ 12వ పాట విడుదల




**స్టాఫ్ రిపోర్టర్:పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 8**

ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో మండల కేంద్రం వద్ద గల కళ్యాణమండపంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ వారి ఆధ్వర్యంలో మన్యం ప్రజల వాడుక భాషలో మన్యం గాయకుడు దుడ్డు సత్యనారాయణ పాడిన 12వ పాట ఆడియో విడుదల కార్యక్రమం జరగనుంది. మన్యంగాయకుడు దుడ్డు సత్యనారాయణ గతంలో పాడిన 11 పాటలలో గిరిజనుల కొరకు, గిరిజనుల హక్కుల కొరకు, గిరిజనుల ఐక్యత కొరకు, గిరిజనుల అభివృద్ధి కొరకు, గిరిజనుల సాంప్రదాయాలు కట్టుబాట్ల కొరకు వివరిస్తూ పాటలు పాడారు.వెనుకబడిన గిరిజనుల యొక్క హక్కులు, రిజర్వేషన్లు చట్టాల అమలుకై ప్రజలను మేల్కొలుపుతూ పాటలు పాడిన దుడ్డు సత్యనారాయణ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో నిర్వహించే ఆదివాసి దినోత్సవ వేడుకలో తన 12వ పాట విడుదల చేయనున్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని గిరిజన చట్టాల అమలుకు, గిరిజనుల యొక్క ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

**సంతబొమ్మాళి, పెన్ పవర్, ఆగస్టు 8**

సంతబొమ్మాళి మండల వ్యాప్తంగా నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని టెక్కలి విద్యుత్ శాఖ ఈఈ శంకర్రావు గురువారం తెలిపారు. మండలంలోని సంతబొమ్మాళి, నౌపడ, బోరుభద్ర సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ వైర్లకు ఆటంకంగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగిస్తున్నామని చెప్పారు. దీని కారణంగా ఆయా సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు కు ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. ప్రజలు వినియోగదారులు సహకరించాలని కోరారు.



# ముస్లింలతో విడదీయని బంధం

## మక్కా టూర్ కి రూ. 5,000 ఆర్ధిక సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 08**

దక్షిణ నియోజకవర్గం 39 వ వార్డుకు చెందిన షేక్ మహమ్మద బేగం (70) మక్కాటూర్ ఖర్చు లకు మాజీ ఎమ్మెల్యే, దక్షణ వై.సీ.పీ.సమ న్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5000 ఆర్థిక సహాయం చేశారు.ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో గురువారం సౌదీ అరేబియా లో ఉన్న మక్కాలో ఉమ్రా చేయడానికి వెళ్తున్న ఆమె ముందుగా వాసుపల్లి గణేష్ కుమార్ ని కలిశారు. ఆయనకు శాలువా కప్పి సత్కరించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి పుట్టి పెరిగిన పాత పట్టణం ప్రాంతంలో ముస్లింలతో తనది విడదీయరాని బంధం ఏర్పడిందన్నారు. 70 ఏళ్ల వయసులో అల్లా ప్రార్ధన కోసం వెళుతున్న షేక్ మహబూబా బేగం ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి దక్షిణ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు ముజీబ్ ఖాన్, షకీల్, అనీజ్, లేకత్, చిన్ని, గనగళ్ల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్



**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 08**

ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో ప్రారంభం సందర్భముగా 38 వ వార్డుకు చెంది న జనసేన నాయకులు ధనలకోట శ్రీకాంత్ 38 వ వార్డ్ లో క్రికెట్ పోటీలలో పాల్గొన్న 02 టీమ్స్ క్రీడాకారులకు జెర్సీలు గురువారం విశాఖ సౌత్ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా శివాజిపాలెం లో గల జనసేన పార్టీ ఆఫీసులో క్రీడాకారులకు అందజేశారు, ఈ కార్యక్రమములో 38 వ వార్డ్ జనసేన నాయ కులు మరియు క్రీడాకారులు పాల్గొన్నా రు.

# డి.ఎల్.రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవా కార్యక్రమాలు

## సీతమ్మధార పాపా హోమ్‌లో అన్నదానం



**విశాఖ సిటి పెన్ పవర్ ఆగస్టు 08**

డి.ఎల్.రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అద్వర్యంలో నిరుపేదలకు బిర్యానీ ను ధర్మాల ఫౌండేషన్స్ అధ్యక్షులు ధర్మాల ఆనంద్ కుమార్ రెడ్డి పంపి ణీ చేశారు .సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వాహణతోనే సంతృప్తి సాధ్యపడుతుందని డి .ఎల్ .రెడ్డి వర్ధంతి సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆనంద్ కుమార్ రెడ్డి అన్నారు .కార్మిక నాయకుడిగా కార్మిక రంగంలో ముఖ్యంగా రక్షణ రంగం లో విశేష సేవలు అంధించారన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వా హణ లో భాగంగా పేదలకు అన్నదానం విద్యా ర్థుల కు స్కాలర్ షిప్ లు తో పాటు ఉచితంగా పుస్తకాలు పంపిణీ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నా మన్నారు .నగరం లో గురువారం కప్పరాడ , తాటిచెట్లపాలెం రైల్వేన్యూకానీ అక్కయ్యపా లెం, ద్వారకానగర్ దొండపర్తి , రైల్వేస్టేషన్ ఆర్టీసీ కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో నిరుపేదలకు బిర్యానీ అందచేశారు అనంతరం కప్పరాడ సాయిబాబా గుడి వద్ద అన్నదానం నిర్వహించా రు సీతమ్మధార పాపా హోమ్ లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ ప్రతినిధులు కృష్ణ కాంత్ రెడ్డి , జానకిరామ్,జై కుమార్,ప్రసాద్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

# జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన డి.వి.రమణమూర్తి

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 08**

జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ గా నియమితు లైన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధి ర ప్రసాద్ను తన ఛాంబర్లో గురువారం సాయం త్రం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు, డి.వి.రమణ మూర్తి విశాఖపట్నం జిల్లా లో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరె క్టర్ గా విధులు నిర్వర్తించారు.అనంతరం సాం ఘిక సంక్షేమ శాఖ జే.డి.గా కాకినాడ బదిలీ పై వెళ్లారు.ఇప్పుడు జీ.వీ.ఎం.సీ అదనపు కమిష నర్ గా బాధ్యతలు స్వీకరించారు.



# అరాచకాలే వై.సీ.పీ.పార్టీని పాతాళానికి తొక్కాయి

## వంశీకృష్ణకు మేయర్ స్థానం ఇస్తానని చెప్పి మోసం చేశారు

## -జీ.వీ.ఎం.సీ కౌన్సిల్ ఎన్నికలలో వై.సి.పి ఓటమిలో వంశీకృష్ణ కీలక పాత్ర

## -ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా వైసిపికి ఘోర పరాభవం తప్పదు

## -ఘోర పరాభవానికి ముందే బొత్స సత్యనా రాయణ ఎమ్మెల్సీ పోటీ నుంచి తప్పుకోవాలి

## -తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ హెచ్చరిక

**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్ట్ 08 :**

వై.సీ.పీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచక పనులే పాతాళానికి తొక్కేశాయని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యాఖ్యా నించారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ను తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కలిసి అభినందించారు. సార్వత్రిక ఎన్నికలలో కేవలం 11 స్థానాలకే పరిమితమైన వైసిపి జీవీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లో కనీసం ఒక్క స్థానాన్ని కూడా గెలుచు కోలేకపోయింది అన్నారు. వై.సి.పి పుట్టుకే అక్రమాలు, అరాచకాలు పుట్టుగానే వ్యాఖ్యా నించారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అని ప్రస్తావించారు. వైసీపీని నమ్ముకుని తన ఆస్తులను కూడా అమ్ముకున్న వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ కు జీవీఎంసీ మేయర్ స్థానం ఇస్తానని చెప్పి మోసం చేశారని ప్రస్తావించారు. వైసిపి అరాచకాలు, అన్యాయాలు భరించలేక వంశీకృష్ణ ఆ పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరారన్నారు. వంశీకృష్ణ లో ఉన్న కసి ఆక్రోసం తోనే వై.సి.పి పతనమైందన్నారు. వై.సి.పి.కి చెందిన కార్పొరేటర్లు కూటమిలో చేరడం, అను కూలంగా ఓటు వేయడం వెనక వంశీ అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించారని రామ్ వ్యా ఖ్యానించారు. ఈ పరిస్థితులలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా వైసీపీకి ఘోర పరాభావం తప్పదని జోస్యం చెప్పారు.ఇప్పటి కైనా ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల అభ్యర్థిగా వైసిపి తరఫు నుంచి బరిలోకి దిగిన బొత్స సత్యనారాయణ.ఘోర ఓటమికి ముందే పోటి నుంచి తప్పుకోవాలని హెచ్చరించారు. ప్రజలు సార్వత్రిక ఎన్నికలలో, అదే విధంగా కార్పొరేట ర్లు జీవీఎంసీ స్థాయి సంఘం ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పారని.. ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా జడ్పిటిసిలు, ఎంపీటీసీలు వై.సీ.పీ.కి బై బై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.



# అవయవదానం అవార్డు పట్ల ప్రశంస

## రాష్ట్ర కోఆర్డినేటర్ రాంబాబు అభినందించిన కలెక్టర్



**విశాఖ సిటి,పెన్ పవర్, ఆగస్టు8:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీవన్ ధాన్ పథకం పై జిల్లాలో ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంద్ర ప్రసాద్ కోరారు. జాతీయ అవయువ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల ఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందరంలో ప్రత్యేక కార్యక్రమంలో ఏపీ ప్రభు త్వానికి లభించిన జీవన్‌ధాన్ అవార్డును రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు స్వీకరించారు. ఈ సందర్భంగా నే గురువారం జీవన్దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె రాంబాబు విశాఖ జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి అవార్డు ను అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడు తూ గ్రామస్థాయి నుంచి అవయవ దానం పై ప్రజలకు అవగాహన కల్పించడంతో అత్యవసర పరిస్థితుల్లో పలువురికి ప్రాణదానం చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. దేశంలోనే తొలిసారి ఆంధ్ర రాష్ట్రానికి జీవన్దాన్ అవార్డు లభించడం పట్ల డాక్టర్ రాంబాబు చేస్తున్న కృషిని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఏపీ జీవన్‌ధాన్ కో-ఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో విద్యార్థి దశ నుంచి ప్రత్యేకంగా అవయువదానంపై ప్రజలకు అవగాహన కల్పిం . చేలా కృషి చేస్తామని, రాష్ట్ర ముఖ్యమం త్రి నారా చంద్రబాబు, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఆదేశాలను పాటిస్తూ ఈ పథకాన్ని మరింత పక్కగా అమలు చేస్తామన్నారు.

# ప్రసూతి కేంద్రాల వద్దా భద్రతా చర్యలు పై కలెక్టర్‌కి వనిత పత్రం

## స్వయంగా అందించిన సీ.పి.డా.శంఖబ్రత బాగ్చి

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 08 :**

నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్ కమిషనరేట్ పరిధిలో గల నవజాత శిశు సంరక్షణ కేంద్రాల వద్దా, ప్రసూతి కేంద్రాల వద్ద ముందస్తు భద్రతా చర్యలపై జిల్లా కలెక్టరు కి లేఖ రాసి అందజేయడం జరిగినది.గడిచిన కొంత కాలంలో కొన్ని చోట్ల నవజాత శిశువుల కిడ్నాప్ మరియు నవజాత శిశువుల మార్పిడు లు జరిగిన నేపథ్యంలో వాటిని పూర్తిగా నిరోధిం చడానికి నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్. విశాఖపట్నం జిల్లా పరిధి లో ఉన్న అన్ని ప్రైవేట్ - ప్రభుత్వ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, డెలివరీ మరియు నవజాత శిశు వులు సంరక్షణా సదుపాయం ఉన్న ప్రసూ తి గృహాల వద్ద శిశువుల కిడ్నాప్లు, మార్పిడులు నిరోధించ డానికి కావలసిన భద్రతా చర్యలు , ఇతర ముందస్తు నివారణా ఏర్పాట్లను ఆయా ఆసుపత్రులకు సూచించవలసినదిగా, తగు ఆదేశాలు జారీచేవలసినదిగా జిల్లా కలెక్టరుకి అభ్యర్థిస్తూ సి.పి స్వయంగా కలిసి లేఖ అందజేయడం జరిగినది ప్రయివేట్ - ప్రభుత్వ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, ప్రసూతి గృహాలు, శిశు జననం మరియు నవజాత శిశు సంరక్షణ సౌకర్యాలు ఉన్న నవజాత శిశువుల కిడ్నాప్ ను నిరోధించడానికి, అటువంటి ప్రదేశాలలో ఈ క్రింది సౌకర్యాలు ఉండాలని సదరు లేఖ ద్వారా సిఫార్సు చేయబడినది.1. సి సి.టివి కవరేజ్,2. కంట్రోల్ రూమ్ నుండి 24 - 7 సి సి.టివి పర్యవేక్షణ,3. నియోనాటల్ కేర్ యూనిట్ (నవజాత శిశువుల సంరక్షణా కేంద్రం) వెలుపల ఉన్న ప్రైవేట్ గార్డులు/నవజాత శిశువులు ఉన్న తల్లులకు వసతి కల్పించే గదులు,4. తల్లులు మరియు నవజాత శిశువులకు ఆర్.ఫ్.ఐ.డి గుర్తించదగిన ట్యాగ్‌లు తద్వారా శిశువుల మార్పిడికి అవకాశం ఉండదు.నగరంలో ఈ విభాగములో ప్రయివేటు ఆసుపత్రులు 68, ప్రభుత్వ ఆసుప త్రులు 12 కలిపి మొత్తముగా 80 ఉన్న ఈ కేంద్రాల యందు కొన్నింటిలో పైన తెలిపిన భద్రతా సౌకర్యాలు లేవని గుర్తించిన సి.పి ఈ మేరకు జిల్లా కలెక్టరు గారికి సదరు విషయం నివేదించి, భద్రతా చర్యలపై సిఫార్సులు ఇవ్వ డం జరిగిన ది.కలెక్టరు -జిల్లా మేజిస్ట్రేట్, విశాఖపట్నం జిల్లా వారు అన్ని ప్రైవేట్ - ప్రభుత్వ ఆసుపత్రు లు, నర్సింగ్ హోమ్‌లు, డెలివరీ మరియు నియోనాటల్ కేర్ సదుపా యం ఉన్న ప్రసూతి గృహాలు, అనుబంధంలో చూపిన విధంగా పై లోపాలను గుర్తించి ఆ లోపాలను సరిదిద్దడానికి సూచించవలసిందిగా సదరు లేఖ ద్వారా అభ్యర్థించబడింది.




# అనాధ విద్యార్థిని దత్తత తీసుకున్న చింతపల్లి ఎంఈఓ పనసల ప్రసాద్


**చింతపల్లి ఆగస్టు 8 పెన్ పవర్**

ఈరోజు ఎంపీపీ పాఠశాల లో మండల విద్యాశాఖ అధికారి శ్రీ పనసల ప్రసాద్ గారు విద్యాశాఖ అధికారి 2శ్రీ బోడం నాయుడు గారు చింతపల్లి ఏటీడబ్ల్యూఓ గారు కొయ్యూరు జీకే వీధి విద్యాశాఖ అధికారులు విచ్చేసి అమ్మ నాన్న లు లేని మూడవ తరగతి చదువుతున్న వంతల శైలజ అనే బాలికను గతవారం పాఠశాల తనిఖీల లో భాగంగా పాఠశాలకు విచ్చేసి ఆ బాలిక ప్రతిభపాట వా లను చూసి అమ్మాయి వివరాలు ఉపాధ్యాయుడు వెంకటరమణను అడిగి తెలుసుకుని నా సర్వీసు ఉన్నంతవరకు ఈ అమ్మాయి చదువులకు అయ్యే ఖర్చు నేనే చూసుకుంటాను అని చెప్పి నేడు అందరి సమక్షంలో వంతల శైలజను దత్తత తీసుకోవడం జరిగినది తదనంతరం పాఠశాల ఆవరణలో సేవ్ నేచర్ సేవ్ ట్రీస్ అనే కార్యక్రమంలో ఉపాధ్యాయుడు యు వి గిరి గ్రామవాసి సాగిన అచ్యుత్ గార్ల ఆర్థిక సహాయంతో మొక్కలను నాటడం జరిగినది కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిలక్ పి ఆర్ టి యు ఏ ఎస్ ఆర్ జిల్లా అధ్యక్షులు యూవి గిరి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఆపన్నులకు అండగా నిలవండి

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 08 :**

సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో పేద వారికి ఆపన్న హస్తం అందించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. నగరంలోని సంకల్ప సేవా సమితి సభ్యులు ఎం.వి.పి. కాలనీలోని ఆయన నివాసంలో బుధవారం కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఆర్థికంగా వెనకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులను ఆదుకోవాలని ఈ సందర్భంగా గంటా చెప్పారు. 13 ఏళ్లుగా సమితి చేస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలను ప్రశంసించారు. గంటాను కలిసిన వారిలో సంకల్ప సేవా సమితి అధ్యక్షుడు కొమ్మన శ్రీనివాసరావు, అందే మహేష్, దాసరి సురేష్ బాబు,ఎం.శివ,ఎన్. మాధవరావు, ఎన్.వి.సత్యనారాయణ, తిరుప తి నాయుడు, బి. సత్యనారాయణ, బొచ్చ సురేష్ కుమార్, స్వరూప్, తలాటం వీర రాఘవ రావు, మేడిది రాజశేఖర్, హరి ప్రసాద్, అడబా ల నాని, కొట్టు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# నేటి నుండి పివిటిజి గృహాల సర్వే

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్,ఆగస్టు 08**

పివిటిజిల గృహాలు మరియు ఆవాసాలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశ్యంతో చేపట్టిన ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయడానికి ఎంపిడిఓలు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు.గురువారం ఎంపిడిఓలు,సచివాలయ సిబ్బందితో కలెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ పివిటిజిలకు సురక్షిత గృహాలు,స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం,పోషకాహారం, మెరుగైన రహదారి మరియు టెలికాం కనెక్టివిటీ వంటి అవసరమైన సౌకర్యాలను అందించడమే పిఎం జన్ మన్ ముఖ్య ఉద్దేశమన్నారు.వారికి అన్ని సౌకర్యాలు కల్పించడానికి వీలుగా తొమ్మిదవ తేదీ శుక్రవారం నుండి పివిటిజిల గృహాలను ఇంటి ఇంటి సర్వే నిర్వహించి వారి అవసరాలను గుర్తించాలని ఆదేశించారు. ఇదివరకు సర్వే నిర్వహించినప్పటికీ అదనపు వివరాలతో కూడిన యాప్ ద్వారా మరోసారి సర్వే నిర్వహించి లోపాలను, అవసరాలను గుర్తించాలన్నారు.మౌలిక సదుపాయాలను మెరుగుపరచి ఆరోగ్యం,విద్య,జీవనోపాధిలో అంతరాలను తగ్గించడం ద్వారా పివిటిజిల సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జేసి డా.ఎం.జే అభిషేక్ గౌడ్,ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు వి.అభిషేక్, కే. సింహాచలం, వి. చైతన్య, డిఎల్డిఓ శాంత లక్ష్మి, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కో ఆర్డినేటర్ కే.సునీల్ ఎంపిడిఓలు,సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నగర పోలీసు ఉన్నతాధికారుల తో సమీక్ష సమావేశం

## నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి





**విశాఖ సిటి పెన్ పవర్ ఆగస్టు 08. :**

నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ టెంపుల్ ఆఫ్ లెర్నింగ్ నందు నగర పోలీసు ఉన్నతాధికారుల తో కలిసి అన్ని పోలీసు స్టేషన్ల ఎస్.హెచ్.ఓ లతో రౌడీ షీటర్స్ పై సమీక్ష సమావేశం నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి గురువారం నిర్వ హించారు. దినదినాభి వృద్ధి వృద్ధి చెందుతున్న విశాఖ మహానగరం ఎల్లవేళ లా ప్రశాంతముగా ఉండే విధముగా, నగరంలో యెటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు సాగకుండా, యెటువంటి రౌడీయిజం, గుండా యిజంనకు నగరంలో చోటు లేకుండా నిర్మూ లించే ప్రథమ ఉద్దేశంతో నగర పోలీసు కమిషనర్ ఈ సమావేశం నిర్వహించడం జరుగి నది.ఈ సమావేశం నందు సి.పి ప్రతీ ఎస్.హెచ్. ఓ తో స్టేషన్ నందు రౌడీ షీట్ కలిగి ఉన్న వారి పై దర్యాప్తు పెండింగ్ లో ఉన్న ప్రతీ కేసునూ, రౌడీ షీట్ కలిగి ఉన్న వారి పై కోర్టు నందు ట్రెయిల్ అవుతున్న కేసులనూ సదరు ఎస్.హె చ్.ఓ సమక్షంలోనే నిశితంగా పరిశీలించి సదరు కేసు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలు సమీక్షించి, పరిష్కరించే కారణాలను గుర్తించి, తక్షణం కేసు పరిష్కారమై కన్విక్షన్ పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రతీ పోలీస్ స్టేషను నందు గల రౌడీ షీటర్ల పేర్లు వారీగా పరిశీలించి వారు ఎన్నెన్ని కేసులతో సంబంధం ఉన్నది, వాటిపై తీసుకున్న చర్యలపై ఆరాతీసి యాక్టివ్ గా ఉన్న రౌడీ షీటర్లు ఎవరూ నగరంలో ఉండరాదని తెలిపా రు. ఎక్కువ కేసులలో సంబంధం కలిగిన వారిపై రౌడీ షీట్ వెంటనే పెట్టమని ఆదేశించారు, అలాగే స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్స్ ను ఎల్లవేళలా గమనిస్తూ ఏటువంటి చట్టవ్యతిరేక కార్యకలా పాలలో పాల్గొన్నా తక్షణం కఠిన చర్యలు తీసు కోని కారాగారానికి పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్. కే.ఫక్కీరప్ప, ఐ.పీ.ఎస్., డి.సి.పి-01 (ఎల్- ఓ)అజితా వేజెండ్ల, ఐ.పి.ఎస్ , డి.సి. పి-02(ఎల్- ఓ) తుహిన్ సిన్హా,ఐ.పీ.ఎస్, డి.సి.పి(క్రైమ్స్) పి.వెంకట రత్నం గారు,నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ రద్దు

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగష్టు 08**

ఈ నెల తొమ్మిదవ తేదీ శుక్రవారం నిర్వహించనున్న మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం,శుక్రవారం ఆదివాసీ దినోత్సవాన్ని ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహించడంలో భాగంగా "మీకోసం" రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. మీకోసం కార్యక్రమం రద్దును దృష్టిలో ఉంచుకొని వివిధ సమస్యలపై దర ఖాస్తులు అందించడానికి ప్రజలెవ్వరూ రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. ఐతే అదే ప్రాంగాణ0లో జరుగుతున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ప్రజలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని,రక్త దాన శిభిరంలో పాల్గొని విరివిగా రక్తాన్ని దానం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఆదివాసి దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

## హక్కులు, చట్టాల పరిరక్షణకై ఏకమవుదాం

## అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం పిలుపు





**చింతపల్లి ఆగస్టు 8 పెన్ పవర్ :-**


చింతపల్లి మండల కేంద్రంలో నేడు జరగనున్న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, సబ్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్, వివిధ గిరిజన సంఘాల నాయకులు హాజరుకానున్నారు. గిరిజనుల ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆదివాసి దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు. దీంతోపాటు గత కొంతకాలంగా ఏజెన్సీ వ్యాప్తంగా సికెల్ సెల్ ఎనీమియా రక్తహీనత వ్యాధితో అనేకమంది గిరిజనులు బాధపడుతున్న విషయం తెలిసిందే. దానికిగాను రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఆర్టీసీ బస్టాండ్(కాంప్లెక్స్) వద్ద భారీ ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆదివాసి దినోత్సవంలో భాగంగా ఆదివాసీల హక్కులు, చట్టాల పరిరక్షణకు అన్ని తెగలు కలిసి పోరాటం చేయాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పిలుపునిచ్చారు. దాంతోపాటు గిరిజన ప్రాంత సమస్యలను నెరవేర్చాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వాటిలో ముఖ్యంగా జి.ఒ.నెం.3 స్థానంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక (శత శాతం స్థానిక ఆదివాసిలకు ఉద్యోగాలు కల్పించే విధంగా )చట్టం తేవాలని, 1/70 భూ బదలాయింపు నిరోధక చట్టం పటిష్టంగా అమలు చేస్తూ అక్రమ మైనింగ్ నిలుపుదల చేయాలని, గిరిజన జాబితాలో అన్య కులాలను చేర్చరాదని, అటవీ హక్కుల చట్టం (2006) పటిష్టంగా అమలు చేయాలని, గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలు, వ్యాపార సముదాయాలు, నిర్మాణాలు జరుగకుండా చర్యలు తీసుకోవడంతోపాటు ఇంటిపన్ను రశీదు, విద్యుత్ మీటరును రద్దు చేయాలని, సమగిరి, ఎర్రవరం ప్రాంతంలో నిర్మింపదలచిన హైడ్రోపవర్ ప్రాజెక్టును రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. అంతేకాకుండా గిరిజన ప్రాంతంలో నిరుద్యోగ యువత పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి మార్గాలు ఏర్పాటు చేయాలని, అల్లూరి జిల్లాకు ఒక బిఈడి కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఏన్నో ఏళ్ళు నుండి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్గా పనిచేయుచున్న గిరిజన ఉద్యోగస్తులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని కోరుతున్నారు.

## అవయవదాతల అంతిమస్కారాలు ప్రభుత్వ లాంచనాలతో....

# ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిన ఆరోగ్య శాఖ

## రాష్ట్ర జీవన్దాన్ కోఆర్డినేటర్ విమ్స్ డైరెక్టర్ కె.రాంబాబు





GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

HM&FW Department – JEEVANDHAN – Felicitation of Deceased Donor and his/her Family members – "The mortal remains of the deceased donor to be honoured on behalf of the State Government of A.P" – Guidelines – Issued.

HEALTH, MEDICAL & FAMILY WELFARE (D2) DEPARTMENT

G.O.Ms.No.95 Dated:08.08.2024.
Read the following:

1. G.O.Ms.No.184, HM & FW (M1) Department, Dated: 16.8.2010.
2. From the Chairman, AACT, Jeevandan, A.P. & DME, Lr.No.JD/State Honours for Deceased Donors/2024, dt.04.03.2024.
3. From the Director, NOTTO, GoI, M&HW, DGHS, F.No.27/669/A/c/NOTTO/24.

-0-

ORDER:

Organ Donation is an act of Supreme nobility, wherein the deceased donor, by donating his/her organs, gives a second lease of life to many persons suffering with organ failure. The dead (deceased) donor's organs like the Kidneys, liver, lungs, heart, intestine, pancreas, hands and skin etc. can be donated with the consent of the family of deceased person.

2. In the G.O.1st read above, based on the recommendations of the Cadaver Transplantation Advisory Committee (CTAC), the Government of A.P. has cleared a new comprehensive scheme "Jeevandan" to give a fillip to organ transplantation. The Appropriate Authority for Cadaver Transplantation (AACT) is the legal entity authorized with the statutory powers under the APTHOA 1995. It will act as the Appropriate Authority under the section 13 of the APTHOA 1995, which was addresses the issues related to declaration of brain-death, infrastructure, coordination and public awareness. A large number of patients suffering from irreversible organ ailments involving heart, liver, pancreas and kidney could lead a healthy life if they had the opportunity to undergo transplant surgery.

3. To honour the deceased organ donor after organ retrieval, by the district administration on behalf of the State Government, the Chairman, Jeevandhan & DME, A.P., in the letter 2nd read above, has furnished a proposal.

4. Meanwhile, the GoI in the letter 3rd read above, has informed that in-addition to the current provision of Rs. 10,000/- for dignified funeral per organ donor, the competent authority of the Ministry of Health and Family Welfare, Government of India has approved for felicitation of all deceased organ donors, and his/her family member by presenting a shawl, certificate with frame, and some flowers, as a mark of respect to every deceased organ donor at the time of donation, at a maximum permissible cost of Rs. 1,000/- per donor. The said felicitation is to be disbursed by the respective SOTTO. The Budget for additional Rs. 1,000/- by the respective SOTTO can be met from their miscellaneous budget under Grant-in-Aid released to them. The GoI, has requested all States to implement the guidelines, so as to boost awareness on organ donation and connecting with this noble cause.

5. Government after careful examination, to boost the awareness on organ donation, hereby issue the following guidelines :-

1. The information of the organ retrieval from a brain dead person shall be conveyed to the District Collector through the Dean / Medical Superintendent / Chief Medical Officer of the concerned hospital (Government / Private) which was registered under Jeevandan, Andhra Pradesh State Organ and Tissues Transplantation Organization (SOTTO) as Organ Transplantation Center (OTC) / Non Transplantation Organ Harvesting Center (NTOHC) without delay, so that the honoring of the mortal remains can be done in time.

P.T.O.

**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్ట్ 8**

అవయవ దాతల అంతిమ సంస్కారాలు... ఇకపై రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనుంది దీనికి సంబంధించి గురువారం ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారనీ రాష్ట్ర జీవన్దాన్ కోఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే.రాంబాబు తెలిపారు.ప్రజల్లో అవయవ దానం పై అవగాహన కల్పించి, బ్రెయిన్ డెడ్ అయిన వారి అవయవాలను అవసరార్థులకు అమర్చడం ద్వారా.... వారికి పునర్జన్మను ఇచ్చే జీవన్దాన్ కార్యక్రమంలో భాగంగా... అవయవ దాతల అంతిమ సంస్కారాలను ఆర్డిఓ స్థాయికి తక్కువ కాని అధికారుల నేతృత్వంలో... ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించేందుకు అవసరమైన నియమావళిని పేర్కొంటూ... ఏపి ప్రభుత్వ ఉత్తర్వులు జారిచేసిందని అయన అన్నారు. ఈ సందర్భంగానే రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే.రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణ బాబు ఆదేశాల మేరకు ఇకపై పక్కాగా ఈ కార్యక్రమం అమలు జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా అంత్యక్రియల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం పదివేల రూపాయలు సైతం కేటాయిస్తున్నట్లు తెలిపారు.

# విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి..

## ఉపాధ్యాయులు పని తీరు మారాలి.

## కథలు చెప్పితే వినను.

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు రూ.2.5 కోట్లు

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్





**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 8**


విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎం.ఇ.ఓలు,ఎటిడబ్ల్యూలతో గురువారం సమావేశం నిర్వహించారు.చింతూరు రంపచోడవరం అధికారులతో పర్చువల్ విధానంలో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ ఎన్రోల్మెంట్ చేసి విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాలని 'సూచించారు.ఆధార్ లేదని కథలు చెపితే ఉపేక్షించనని హెచ్చరించారు.ఎం.ఇ.ఓలు తప్పని సరిగా పాఠశాలలను తనిఖీ చేసి విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు రాకుండా బినామీ ఉపాధ్యాయులతో నడిపిస్తే ఎం.ఇ.ఓలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రెండు నెలలైనా ఎన్రోల్మెంట్ పూర్తి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. మండలాల వారీగా ఎంత మంది విద్యార్థులు ఉన్నారని ఎంఇఓలను అడిగి తెలుసు కున్నారు. టీచర్లు పాఠశాలలకు వస్తున్నారా ? విద్యార్థుల కోసం ఉపాధ్యాయులా ? ఉపాధ్యాయుల కోసం విద్యార్థులా? అంటూ ఎంఇఓలను ప్రశ్నించారు. దగ్గరలో ఎక్కడ నెట్ వర్కు అందుబాటులో ఉంటే అక్కడకు వెళ్లి ఫేషియల్ అటెండెన్సు వేసి పాఠశాలకు హాజరు కావాలన్నారు.ఈనెల 17న పాఠశాల విద్యా కమిటీలు ఎన్నికలు నిర్వహించి వెంటనే కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించాలని సూచించారు.18 వతేదీ నుండి పాఠశాలలో తాగునీరు, విద్యుత్తు వంటి మౌకలి సదుపాయాల పనులు చేయాలన్నారు.మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.2.5కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు పాఠ్య ప్రణాళికలు తయారు చేసి అమలు చేయాలన్నారు. విద్యార్థులకు కనీసం చదవటం, రాయడం రావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు.ఎం. ఓలు హెడ్ క్వార్టరులో కూర్చుంటే కుదరదని విద్యా ప్రమాణాలు పర్యవేక్షించాలని చెప్పారు. మధ్యాహ్నం భోజన పథకాన్ని పక్కా అమలు చేసి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ విద్యార్థులకు అందించాలని అన్నారు. విద్యార్థులకు బైస్ లైన్ పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. విద్యాశాఖ పిల్లలకు విద్యను అందించడానికేనని, విద్యను అందించడంలో నిర్లక్ష్యంగా ఉంటే ఉపేక్షించనన్నారు. విద్యార్థులను ఎబిసిడి గ్రేడుగా విభజించి, సిడి గ్రేడులో ఉన్న విద్యార్థులను బి గ్రేడుకు తీసుకుని రావాలన్నారు.అదే విధంగా ఉపాధ్యాయులకు సబ్జెక్టులు, మెథడాలజీలలో శిక్షణ అందిస్తామన్నారు. యూనియన్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. స్టూడెంట్ల కిట్లు పంపిణీ, సికిల్సెల్ ఎనిమియా పరీక్షలు, విద్యార్థుల ఆరోగ్యం, ఆశ్రమ పాఠశాలలు, ఎంఆర్ఎస్ పాఠశాలల్లో పారిశుద్ధ్యంపై సమీక్షించారు. అన్ని పాఠశాలలో దోమల మందు పిచికారీ పనులు నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి పి బ్రహ్మజి రావు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ కొండలరావు 11 లు, ఎటిడబ్ల్యూఓలు,ఎంఈఓ లు పాల్గొన్నారు.రంప చోడపం, చింతూరు అధికారులు పర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఆదివాసీ దీనోత్సవం

## నాన్ షెడ్యూల్ ఆదివాసీ గిరిజన గ్రామాలను

## ఐదోవ షెడ్యూల్డ్ లో చేర్చాడమే నిజమైన అంతర్జాతీయ ఆదివాసీ దీనోత్సవం

## జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహామూర్తి







**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 08 :**

అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 09 న ప్రపంచవ్యాప్తంగా నిర్వ హించబడుతుంది. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని 1994 లో ఐక్యరాజ్యసమితి ప్రకటించింది.వి మాడుగుల మండలంలో మాడుగుల పంచాయతీ లో గదబురు గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ నరసింహ మూర్తి ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివా సీ గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. నరసింహ మూర్తి మాట్లాడుతూ నాన్ షెడ్యూల్ ఆదివాసి గిరిజన గ్రామాల ను ఐదోవ షెడ్యూల్డోలో చేర్చ డమే నిజమైన ఆదివాసీ దినోత్సవమని అన్నా రు కూటమి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదశగా చర్యలు చేపాట్టాలని కోరారు జిల్లా వ్యాప్తంగా 320 ఆదివాసి గిరిజన గ్రామాలను ఆదివాసీ షెడ్యూల్ ప్రాంతంలో కలపాలని డిమాండ్ చేసారు, షేడ్యూల్డ్ ఎరియా లో కలపనందున ఇక్కడ నివసిస్తున్న ఆదివాసీల భూములు అడవులకు రక్షణ లేదదన్నారు గిరిజనేతర పెత్తందారులు మైనింగ్ మాఫియా మధ్య ఆదివాసీలు నలిగి పోతున్నారని తెలిపారు, ఐ.టీ.డీ.ఏ అబివృద్ధి ఫలాలు సంక్షేమ పథకాలు స్కీములు నిధులు అందక ఆదివాసి గ్రామాలు విద్య వైద్యం ఉపాధి మరియు మంచినీరు రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో లేక బిక్కు బిక్కుమంటూ జీవనం గడుపుతున్నారని అవేదన వ్యక్తం చేశారు తక్షణమే నాన్ షెడ్యూల్ ఆదివాసి గ్రామాలను ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో కలపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదివాసీల హక్కుల కోసం సమస్యల పరిష్కారం చేయాలని అప్పుడే నాన్ షెడ్యూల్ ఆదివాసిలకు నిజమైన ఆదివాసీ దినోత్సవ మని తెలిపారు, దినికి గిరిజనులంతా కలిసికట్టుగా పోరాటాలు చెయ్యాలని పిలుపు నిచ్చారు,ఆదివాసీలపై హక్కులపై దాడులు జరుగుతున్నాయని వాటిని ఎప్పటికప్పుడు తిప్పుకొట్టేందుకు ఆదివాసీలు ఐక్యం కావలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టోకురు.చిలకమ్మ. ఓండ్రు. కోండమ్మ.పిల్లి.ఎర్రయ్యమ్మ గిరిజనులు పాల్గొన్నారు.

## పెద్ద ఓబినేనిపల్లి ఎస్ఎంసి చైర్మన్‌గా శివకుమారి





**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 8:**
బేస్తవారిపేట మండలంలోని పెద్ద ఓబినేని పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గా టిడిపి మద్దతు మద్దతుదారులైన కేతబోయిన శివకుమారి ఏగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎస్ఎంసి ఎన్నికల్లో కేతబోయిన శివ కుమార్ ని చైర్మన్ గా,వైస్ చైర్మన్గా చింతం కొండయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. బెస్తవారిపేట మండలంలోని 60 పాఠశాలలో ఎన్నికలు జరగగా 56 పాఠశాలల్లో ఎస్ఎంసి చైర్మన్ లను ఎన్నుకున్నట్లు, మరో నాలుగు పాఠశాలల్లో కోరం లేక ఎన్నికలు వాయిదా పడ్డట్లు బేస్తవారిపేట ఎంఈఓ వెంకటరమణారెడ్డి తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు బందోబస్తు నిర్వహించారు.

## తహసీల్దారు శ్రీనివాసరావును సత్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 8**
భట్టిప్రోలు మండల తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఎం శ్రీనివాసరావును పలువురు ప్రజాప్రతినిధులు గురు వారం ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భట్టిప్రోలు మండల పరిధిలోని,రైతులు మరియు విద్యార్థుల సమస్యలు ఎదుర్కోన తోడ్పాటు నందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలితా కుమారి, జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి,వైసిపి నాయకులు డి నాగమల్లేశ్వరరావు, తిరువిధులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ షేక్ మహబూబ్ పీరా



**పెన్ పవర్, కంభం ఆగస్టు 8:**
కంభం మండల తహశీల్దార్ వి. కిరణ్ ను గురువారం సర్పంచ్ షేక్ మహబూబ్ పీరా నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం శాలువతో సన్మానించారు. నూతనంగా రావడం సంతోషించదగ్గ విషయం అన్నారు.

## పొదిలికొండ పల్లెకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నూతన పాఠశాల యాజమాన్య కమిటీ

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 8**
గిద్దలూరు మండలం పొదిలికొండ పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గురువారం నూతన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎలక్షన్ల అబ్జర్వర్ కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు . పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులుగా కాల్వ. మహేశ్వరరావు, ఉపాధ్యక్షురాలుగా శనివారపు శివలక్ష్మి, సభ్యులుగా లక్ష్మీదేవి, జయలక్ష్మి, రంగస్వామి, నాగలక్ష్మి తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఎక్స్ అఫిసియో సభ్యులుగా డాక్టర్ మొర్రి. పిచ్చయ్య, లక్ష్మీ ఓబులమ్మ, రత్తమ్మ, రాజ్యలక్ష్మి, రజితలను కో ఆప్టేడ్ మెంబర్స్ గా ఆవుల గోపాల్, బడా మల్లికార్జునలను కమిటీ సభ్యులు నామినేట్ చేయడం జరిగింది. తదుపరి కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఎన్నికల అధికారి కృష్ణమోహన్ రెడ్డి నిర్వహించారు . తదనంతరం నూతన కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించి పాఠశాల అభివృద్ధికి చేయవలసిన కార్యాచరణ చర్చించారు .



# ప్రజలే నాయకులుగా నడిపిన తుది స్వాతంత్ర పోరాటం

### జన విజ్ఞాన వేదిక రాష్ట్రనాయకులు పి స్వరూప రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 8**
క్విట్ ఇండియా...అదొక ఉద్యమం..కాదు..జన ఉప్పెన .దేశంలోని ప్రతి ఊరిలో ప్రజలే ఎవరికి వారే నాయకుడై కదం తొక్కిన చారిత్రాత్మక సంగ్రామం. 150 ఏళ్లకు పైగా సాగిన భారత స్వాతంత్ర పోరాటంలో మరిచిపోలేని ఘట్టం ఇది. ఐదేళ్లపాటు భారతీయుల రక్తాన్ని ఉరకలెత్తించి బ్రిటిష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన పోరాటమే ."క్విట్ ఇండియా ఉద్యమం". క్విట్ ఇండియా నినాదం మన దేశ స్వాతంత్ర ఉద్యమాన్ని మలుపు తిప్పింది. తెల్లోడిని తరిమి కొట్టేందుకు అవసరమైన స్ఫూర్తిని దేశమంతాపంచింది. బ్రిటిష్ పాలకులను గడగడలాడించింది. మన దేశ స్వాతంత్రాన్ని సాధించి పెట్టేలా చేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చే ముందు జరిగిన అతి పెద్ద ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమం.1942 ఆగస్టు 8న విజయమో వీరస్వర్గమో అంటూ మహాత్మాగాంధీ ఇచ్చిన పిలుపునకు ఉత్తేజితులైన భారతీయులు ఆ మర్నాడు (ఆగస్టు 9) నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేశారని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూరెడ్డి పేర్కొన్నారు. గురువారం రాచర్ల లోని స్పందన విద్యా సంస్థల్లో కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని క్విట్ ఇండియా. ఉద్యమం పై ప్రసంగించారు అయిదేళ్లు తిరిగేసరికల్లా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ఉద్యమానికి 'క్విట్ ఇండియా' అనే పేరును ప్రతిపాదించినది స్వాతంత్ర్య సమరయోధుడు యూసుఫ్ మెహర్ అలీ. బ్రిటీష్ పాలకులు దేశాన్ని విడిచిపోవాలని కోరుతూ దాదాపు మూడేళ్ల పాటు ఈ ఉద్యమం కొనసాగిందన్నారు. బొంబాయి గోవాలియా ట్యాంక్ మైదానంలో 1942 ఆగస్టు 8న కాంగ్రెస్ స్వరాజ్యం తీర్మానాన్ని ఆమోదించిందని. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో బ్రిటిష్ వారిని భారత్ ఛోడో (క్విట్ ఇండియా) అంటూ గద్దిస్తూ, భారతీయులు స్వాతంత్ర్యం కోసం విజయమో వీరస్వర్గమో అన్నట్లు పోరాడాలని గాంధీజీ





పిలుపు ఇచ్చారని. క్విట్ ఇండియా ఉద్యమంలో అన్ని వర్గాలూ పాలుపంచుకోవాలన్నారన్నారు. ప్రభుత్వోద్యోగులు బాహాటంగా కాంగ్రెస్ పార్టీకి విధేయత ప్రకటించాలన్నారు. సైనికులు తమ సొంత ప్రజలపై కాల్పులు జరపడానికి నిరాకరించాలనీ, సంస్థానాధీశులు విదేశీ పాలకులకు తలొగ్గడం కాకుండా తమ ప్రజల సార్వభౌమత్వాన్ని అంగీకరించాలని మహాత్ముడు కోరారన్నారు. మొదట్లో అహింసా పద్ధతిలో కొనసాగిన ఈ ఉద్యమం బ్రిటీషర్ల అణచివేతతో తీవ్రరూపం దాల్చిందన్నారు.ఉద్యమంలో పాల్గొన్నవారిని బ్రిటీష్ సర్కార్ ఉక్కుపాదంతో అణచివేసిందన్నారు. దాదాపు 10వేల మంది ఉద్యమకారులను అరెస్ట్ చేసి జైళ్లల్లో పెట్టిందని. మూడేళ్ల పాటు వారంతా జైళ్లలోనే మగ్గిపోయారన్నారు. తక్షణ లక్ష్యాన్ని చేరుకోవడంలో ఉద్యమం విఫలమైనప్పటికీ ప్రజలందరినీ జాగృతం చేయడంలో... బ్రిటీషర్ల వెన్నులో వణుకు పుట్టించడంలో సఫలమైందన్నారు.ఆ పోరాటాన్ని చూసి అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ బ్రిటీష్ పాలకులపై ఒత్తిడి తెచ్చాడని. దీంతో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం భారతీయులకు కొన్ని అధికారాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందన్నారు. అయితే భారతీయులు అందుకు ఒప్పుకోలేదని పేర్కొన్నారు. అప్పటికే రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొని బ్రిటీష్ ప్రభుత్వం తీవ్రంగా నష్టపోయిందని. భారతీయుల్లో పెల్లుబికుతున్న వ్యతిరేకతను నియంత్రించడం కూడా ఇక తమవల్ల కాదనే నిర్ణయానికి వచ్చిందని. అలా క్విట్ ఇండియా ఉద్యమం జరిగిన మూడేళ్లకు అగస్టు 14 అర్ధరాత్రి,1947న దేశానికి బ్రిటీషర్లు స్వాతంత్ర్యం ప్రకటించారన్నారు. అయితే ఈ ఉద్యమ ప్రారంభంలోనే ఆనాటి పలువురు స్వాతంత్ర్య సమరయోధులని బ్రిటిష్ వారు అరెస్ట్ చేశారని.దీంతో ప్రజలే పరిస్థితులని అర్థం చేసుకుని పెద్ద ఎత్తున ఉద్యమించారన్నారు.ఇటువంటి చైతన్యం ఈనాడు మరోసారి రావాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు.

# కొమరోలు మండలంలో ప్రశాంతంగా ముగిసిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

***కొమరోలు మండలంలో మొత్తం విద్యా సంస్థలు 62***
***కోరం లేక ఎన్నికలు వాయిదా పడిన పాఠశాలలు 4***
***కోర్టు స్టే కారణంగా ఎన్నికలు జరగని మరో ఏడు పాఠశాలలు***
***46 పాఠశాలలలో ఎన్నికలు ఏకగ్రీవం -5 పాఠశాలల్లో పోటాపోటిగా జరిగిన ఎన్నికలు***
***ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించిన మండల విద్యాశాఖ అధికారి 2 బొర్రా వెంకటరత్నం***



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 8**
మండలంలోని పాఠశాలల్లో గురువారం నిర్వహించిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయని కొమరోలు మండలం విద్యాశాఖ అధికారి 2 బొర్రా వెంకటరత్నం తెలిపారు. మండలంలో ఒక ప్రభుత్వ హైస్కూలు, మూడు జిల్లా పరిషత్ హై స్కూల్లు, ఒక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తో పాటు 57 ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలున్నాయి .వాటికి యాజమాన్యపు కమిటీ ఎన్నికలు గురువారం జరిగాయి. వాటిల్లో గుంతపల్లి ,అక్కపల్లె ,మిట్టమీది పల్లె గ్రామాలలోని మండల ప్రాథమిక పాఠశాల తో పాటు బాధినేని పల్లెలో గల మండల ప్రాథమికోన్నత పాఠశాలల్లో నిర్వహించిన ఎన్నికలకు కోరం లేకపోవడంతో ఎన్నికలను వాయిదా వేసామని ఎంఈఓ వెంకటరత్నం తెలిపారు. ఇక మిగిలిన 58 పాఠశాలల గాను ఎస్ బి ఎస్ ఆర్ ఎం యాజమాన్యం పరిధిలో ఉన్న ఏడు పాఠశాలలకు కోర్టు స్టే కారణంగా ఎన్నికలు జరగలేదని, అలాగే కేవలం 5 పాఠశాలల్లో మాత్రమే ఎన్నికలు పోటాపోటీగా జరగగా ,మిగిలిన 46 పాఠశాలల్లో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయన్నారు. ఆ సందర్భంగా సభ్యుల ఎన్నిక అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ పదవులకు ఎన్నికలు నిర్వహించగా, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ ల తో ప్రమాణముచేసిన స్వీకారం చేయించారని వెంకటరత్నం తెలిపారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించిన ప్రధానోపాధ్యాయులను ,ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ లను ఎంఈఓ వెంకటరత్నం అభినందించారు. పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి పాఠశాల యాజమాన్యం కమిటీ కృషి చేయాలని వెంకటరత్నం నూతన చైర్మన్ వైస్ చైర్మన్ లను కోరారు. పాఠశాలల ఎన్నికలను స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో సిఆర్పిలు రామాంజి, పుల్లయ్య, ఆదినారాయణ ,ఆంజనేయులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ పసుపులేటి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారని ఆయన తెలిపారు.

# జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

### ఎస్ఎంసి నూతన చైర్మన్ కోటేశ్వరి





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 8**
కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల అభివృద్ధికి తన వంతు



కృషి చేస్తానని ఎస్ ఎం సీ నూతన చైర్మన్ వి కోటేశ్వరి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల నోడల్ అధికారిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి వ్యవహరించారు. వైస్ చైర్మన్ కే నారాయణరావు,13 మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీతో నోడల్ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, చింతలపూడి తిరుపాలు, ఫిరోజ్ తదితర టీడీపీ శ్రేణులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో నాగులచవితి వేడుకలు

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 8**
శ్రావణమాసంలో వచ్చే మొదటి చవితి నాడు నాగులచవితి ని ప్రజాలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు గురువారంనాడు నాగచతుర్ధి రావటంతో భక్తులు పుట్టాల వద్దకు వెల్లి ప్రత్యేక పూజల నిర్వహించారు పుట్టల వద్ద పాలు పోసి పసుపు'కుంకుమలతో పూజలు చేస్తారు నువ్వులు బెల్లం కలిపి దంచి దాన్ని ఉండలు చేసి అట్లే బియ్యం బెల్లం దంచి ఉండలు చేసి నాగులకు నైవేద్యం పెట్టి భక్తి ప్రపతులు చాటుకుంటారు కొందరు భక్తులు ఉపవాసాలు కూడా ఉంటారు ప్రకృతిని ఆరాధించే పండుగలో ఇది ప్రధానమైనది సంతాన ప్రాప్తి కోసం కూడా నాగపూజలు చేయటం ఆచారంగా ఉంది.



## ఎమ్మెల్యే చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ అందుకున్న అంగన్వాడీలు



**పలమనేరు ఆగస్టు 08 (పెన్ పవర్)**
పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి చేతుల మీదుగా పలువురు అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్లకు అపాయింట్మెంట్ ఆర్డర్లను అందించారు. పలమనేరు మరియు బైరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు కొద్దిరోజుల ముందు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.ఈ నోటిఫికేషన్ నందు సెలెక్ట్ అయిన అంగన్వాడి టీచర్లు, హెల్పర్లకు ఎమ్మెల్యే తన కార్యాలయంలో గురువారం నియామక పత్రాలు అందజేశారు. పలమనేరు ప్రాజెక్టు పరిధిలో ఇద్దరు అంగన్వాడి టీచర్లు,ఒక మినీ వర్కర్ మరియు ఆరుమంది హెల్పర్లు, అదేవిధంగా బైరెడ్డిపల్లె ప్రాజెక్టు పరిధిలో ముగ్గురు అంగన్వాడి టీచర్లు ఎనిమిది మంది హెల్పర్లకు ఆయన అపాయింట్మెంట్ ఆర్డర్లను అందజేశారు. నియామక పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ బాగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పలమనేరు సిడిపిఓ ఇందిరా ప్రియదర్శిని, బైరెడ్డిపల్లి ప్రాజెక్టు సూపర్వైజర్స్ రమాదేవి,లత,సుజాత మరియు సిబ్బంది ఉన్నారు.

## కొచ్చర్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో డా. గొట్టిపాటి లక్ష్మీ





**దర్శి, పెన్ పవర్ ఆగస్టు 8**
డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ విద్యాభివృద్ధితోనే మన సమాజ అభివృద్ధి సాధ్యం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. విద్యార్థులు చదువులు పట్ల శ్రద్ధ వహించి భవిష్యత్తు తరాలకు వారదులుగా నిలవాలని కుటుంబాల అభివృద్ధికి తోడ్పడాలని ఆర్థికంగా సామాజికంగా దేశాభివృద్ధిలో విద్యార్థి కీలకపాత్ర పోషించాలని కోరారు. మన కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పాటునిస్తుందని తెలిపారు. మన విద్యా ఐటీ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు నారా లోకేష్ విద్యార్థులు చక్కటి వాతావరణం లో విద్యను అభ్యసించేందుకు అవసరమైన వస్తువులను సమకూరుస్తున్నారని వివరించారు. విద్య అభివృద్ధికి ప్రభుత్వ సహకారాన్ని అందుకొని మీరంతా చక్కగా చదువుకొని భావితరాల భవిష్యత్తుకు తోడ్పాటు ఇవ్వాలని డాక్టర్ లక్ష్మీ వివరించారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్గా రబ్బాని

## ఉర్దూ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్గా బూరె సైదా( సుకుర్) -ప్రజాస్వామ్య బద్దంగా విద్యా కమిటీ చైర్మన్ ఎంపికలు

## బెల్లంకొండ మండలంలో గౌరవప్రదంగా సాగిన చైర్మన్ ఎన్నికలు -వివాద రహితంగా ముగిసిన విద్యా కమిటీ చైర్మన్ ఎంపికలు

## బెల్లంకొండ మండలంలో లో శాంతియుతంగా విద్యా కమిటీ ఎన్నికలను ప్రోత్సహించిన పి ఎస్ కే మస్తాన్ షరీఫ్





**బెల్లంకొండ ఆగస్టు 8 పెన్ పవర్**

బెల్లంకొండ మండలంలో జరిగిన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు పి ఎస్ కే మస్తాన్ షరీఫ్ ఆధ్వర్యంలో శాంతియుతంగా ఆయా గ్రామాల్లో ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. బెల్లంకొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్గా రబ్బాని వైస్ చైర్మన్ గా గడ్డిపర్తి మరియమ్మ బెల్లంకొండ మెయిన్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్గా కందుల శంకర్రావు ఎస్సీ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్గా షేక్ షామీరా పర్వీన్ వైస్ చైర్మన్ గా బాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా పి ఎస్ కే మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామపంచాయతీ ఎన్నికల సైతం ఎన్నో బెదిరింపులు, విధ్వంశాలు నడుమున అశాంతి యుతంగా నిర్వహించారు అని .ప్రస్తుత ప్రభుత్వం తెలుగుదేశం కూటమి అధికారంలో ఉండగా ఎలాంటి ప్రలోభాలు బెదిరింపులు లేకుండా ఎంపికలు ప్రజాస్వామ్య బద్దంగా సభ్యులు అభిప్రాయం మేరకు అభ్యర్థులను ఎంపిక చేసుకోవటం శుభదినం అని ఆయన పేర్కొన్నారు. శాంతియుతంగా జరిగే ఇలాంటి ఎంపికలను ఎప్పుడు ఎవరైనా సహకరించాలనీ పదవులు అధికారాలు ఎవరికి శాశ్వతంగా ఉండవని .ప్రతి ఒక్కరూ ప్రజాక్షేత్రంలో ఉన్నప్పుడు ప్రజల యొక్క అభిప్రాయాన్ని వారి మాండేటరీని ఇచ్చే తీర్పును అంగీకరించాలని గుర్తు చేశారు. ఇచ్చిన ప్రతి బాధ్యతను ఎవరి వారి పరిధిలో బాధ్యతగా పనిచేసినప్పుడే ఆ ఎంపికకు అర్థం పడుతుందని సూచించారు. ఈ ఎంపికలో ఎవరు ఎక్కువ అని తక్కువ అని కాదని అప్పజెప్పిన బాధ్యతను ఎంత మేరకు కర్తవ్యం గా బాధ్యతగా పనిచేస్తారో అప్పుడే ఆ బాధ్యతకు తగిన గుర్తింపు గౌరవం లభిస్తుందన్నారు. ఏది ఏమైనప్పటికీ పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రజా అభిప్రాయం మేరకు పరిపాలన కొనసాగించడమే ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రధానమైన లక్ష్యమని పేర్కొన్నారు. ఇదే జనంలో అదే సిద్ధాంతంతో ఈరోజు మండల వ్యాప్తంగా జరిగిన విద్యా కమిటీ ఎన్నికలలో గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ఉన్న వివిధ ప్రభుత్వ పాఠశాలలో విద్యా కమిటీ ఎన్నికలు సజీవంగా శాంతియుతంగా జరగటం ఎంతో ఆనందకరమని తెలియజేశారు. ఇదే తరహాగా ప్రతి ఒక్కరూ రానున్న రోజులలో వ్యవహరిస్తూ క్రమశిక్షణగా మెలిగి పార్టీని బలోపేతం చేయాలన్నారు. నారా చంద్రబాబునాయుడు ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చాలంటే ప్రతి కార్యకర్తలు ఉండాల్సింది క్రమశిక్షణ అని ఇదే తరహాలో ప్రతి ఒక్కరి మనసులో క్రమశిక్షణతో కూడిన నడవడిక మంచి ఓర్పు సహనం అన్నీ ఉండాలని పిలుపునిచ్చారు.

ఇలా మెలిగినప్పుడే రానున్న కాలంలో కూడా తెలుగుదేశం పార్టీని పార్టీలకు అతీతంగా బలోపేతానికి తోడ్పడతాయని ఆ విధంగా ప్రతి ఒక్కరు కృషి చేస్తారని సూచించారు. ఈ సందర్భంగా ఈరోజు నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక జిల్లా పరిషత్ ప్రైమరీ పాఠశాలలో ఎంపికైన విద్యా కమిటీ చైర్మన్ అందరికీ మరొకసారి హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆ పాఠశాలలో మంచి పేరు ప్రఖ్యాతలు విద్యా కమిటీ చైర్మన్ సంపాదించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కమిటీ ఎన్నికకు సహకరించిన తోడ్పడిన కమిటీ సభ్యులకు పార్టీ నాయకులకు ప్రతిపక్ష పార్టీలకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బెల్లంకొండ గ్రామ సర్పంచ్ గడ్డిపతి జ్యోతి సముద్రం జానీ పిచ్చయ్య యువత అధ్యక్షుడు సలాం పీసీ నాయకులు జవాజి పాపయ్య స్కూల్ యాజమాన్యం విద్యా కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహణ

## తురిమెళ్ళలో ప్రజల అవసరాలను బట్టి నిర్ణయం

## పారిశుద్యం మురుగు కలవలపై దృష్టి



**పెన్ పవర్, కంభం ఆగస్టు 8:**

దోమల బెడద పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన తురిమెళ్ళ పంచాయతీ వారు గురువారం పలు వీధులలో ఫాగింగ్ నిర్వహించారు .సాయంత్రం 6 గంటల అనంతరం దోమల ప్రతాపం విపరీతంగా చూపిస్తున్నాయి. ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్న విషయాన్ని గమనించడం జరిగింది. ఇటీవల కురిసిన వర్షాలతో అధికంగా దోమల బెడద ఎక్కువైంది. దీంతో డెంగ్యూ మలేరి యా జ్వరాలు బారిన పడక ముందే జాగ్రత్తగా ఫాగింగ్ యంత్రాలతో దోమల నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టారు. వర్షా బావ పరిస్థితుల వలన డ్రైనేజీ కాలువల వలన దోమల బెడద విపరీతంగా ఉంది. ఫాగింగ్ చేపట్టడం వల్ల కొంత ఉపయోగకరంగా ఉంటుందని ఆయా వీధుల ప్రజలు తమ ఆశాభావం వ్యక్తం చేశారు. ఫాగింగ్ చేపట్టిందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి పంచాయతీ ఈవో దేవర శెట్టి బ్రహ్మయ్య సర్పంచ్ సుభద్ర మాజీ సర్పంచ్ వీరమ్మ పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఏపీ ఎస్ ఎస్ టి ఎఫ్ జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 8**



78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మన దేశ స్వాతంత్రం కోసం స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను, పోరాటాలను నేటి తరం విద్యార్థిని విద్యార్థులకు తెలియచేయాలనే ఉద్దేశంతో ఆగస్ట్ 13న బాపట్ల జిల్లా, చెరుకుపల్లి మండలం, గుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పి పి టి ద్వారా క్విజ్ కార్యక్రమం మధ్యాహ్నం గం12 లకు క్విజ్ కార్యక్రమంనిర్వహించడం జరుగుతుందని ఏపీ సోషల్ స్టడీస్ ఫోరం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్విజ్ కార్యక్రమంలో బాపట్ల జిల్లాలో చదువుతున్న ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో 6 నుండి 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులు అరులు ప్రతి పాఠశాల నుండి టీంకు ముగ్గురుమాత్రమే అరులన్నారు. ప్రధానోపాధ్యాయుల, ప్రిన్సిపల్ యొక్క ధ్రువీకరణ పత్రంతో హాజరు కావాలన్నారు. 1857 నుండీ 1947 వరకు స్వతంత్ర ఉద్యమం పోరాటం గురించి,కరెంట్ అఫైర్స్ మాత్రమే నిర్వహించడం జరుగుతుందన్నారు. క్విజ్ లో పాల్గొనదలచిన వారు 9493442748 కి వివరాలను కాల్ చేసి లేదా వాట్సప్ ద్వారా తెలియజేయగలరు. విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలతో పాటు కన్సోలేషన్ బహుమతి అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల

# విద్యాకమిటీ చైర్మన్గా సయ్యద్ రసూల్




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 8**

గిద్దలూరు పట్టణం లోని జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల లోగురువారం విద్యా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో ఏకగ్రీవం అయ్యాయి. విద్యా కమిటీ చైర్మన్ గా సయ్యద్ రసూల్, వైస్ చైర్ పర్సన్ గా పందిటి సమాదనమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో టిడిపి టౌన్ అధ్యక్షులు సయ్యద్ షానేషా వలి, షేక్ మహమ్మద్ జానీ, షేక్ హమాద్ భాష , పఠాన్ షాజిద్ ఖాన్, పి రజినిబాబు,గుర్రం డాయనిల్ .పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో చైర్మన్ గా ఎం బాలు నాయక్ వైఎస్ చెర్మెన్ గా వి అన్నపూర్ణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రధానోపాధ్యాయులు నాగభూషణ రెడ్డి తెలిపారు. బురుజుపల్లి లోని మండల ప్రాథమికోన్నత పాఠశాల విద్యా కమిటీ చెర్మెన్ గా అరిగెల లక్ష్మీనారాయణ వైఎస్ చెర్మెన్ గా పగడాల నాగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# దర్శి నగర పంచాయితీలో సిమెంటు రోడ్డుకు శంకుస్థాపన చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి ,పెన్ పవర్ ఆగస్టు 8**

దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం దర్శి పట్టణంలోని 12వ వార్డులో సిమెంటు రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు , దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ మహేష్ , మున్సిపల్ సిబ్బంది ఉన్నారు. డా,,లక్ష్మీ మాట్లాడుతూ దర్శి అభివృద్ధి బాధ్యత నేను తీసుకున్నాను ఇప్పటికే నేను ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నాను మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుతో మాట్లాడినప్పుడు కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పాను దర్శి ప్రజలు నన్ను ఆదరించారు నన్ను అభిమానించారు వారి అభిమానాన్ని నేను ఎన్నటికీ మర్చిపోలేను వెనుకబడిన దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు సంపూర్ణ సహకారం అందించాలని కోరాను అందుకు మన ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని దర్శి అభివృద్ధి బాధ్యతను నీతో పాటు నేను తీసుకుంటానని మాట ఇచ్చారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. నేను ప్రతి మండలంలో ప్రజల కోసం ఏం చేయాలి ప్రజల కనీస మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎలా ముందుకు వెళ్లాలని ఆలోచనతో ప్రతి అడుగు వేస్తున్నాను ఆ ప్రయత్నంలో భాగంగానే అధికారులతో నా ప్రయాణం నడుస్తుంది. ప్రజలకు నేను మరొకసారి చెప్తున్నాను నేరుగా నా దగ్గరకు వచ్చి మీ సమస్యలు తెలియజేయవచ్చు దర్శిని సుందరంగా తీర్చిదిద్దేందుకు రోడ్లు, డ్రైన్లు తాగునీరు, పార్కుల సుందరీ కరణ, విద్య, వైద్యం కోసం మన కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది దర్శి ప్రాంతంలో వలసలు నివారించేందుకు మన ప్రియతమ నాయకులు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి సహకారంతో కేంద్ర నిధులతో పారిశ్రామిక అభివృద్ధి కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి మంచినీరు ఇచ్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా దర్శి ప్రజలకు మేలు జరుగుతుందని ఆమె వివరించారు.



# పట్టణంలో ట్రాఫిక్ సమస్యను నియంత్రణకు చర్యలు



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 8**

గిద్దలూరు పట్టణం లో ట్రాఫిక్ సమస్య ను నియంత్రించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే ప్రదేశాల గుర్తింపు చర్యల్లో భాగంగా గిద్దలూరు లో ఆర్ టి ఓ అమర్ నాయక్, ఎం వి ఐ మాధవరావు, గిద్దలూరు ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ చర్యలు చేపట్టారు. ఆర్ టి సి బస్టాండ్ పరిసరాల్లో ఉన్న ఆటో డ్రైవర్లతో అతివేగం, రోడ్స్ పై పార్కింగ్, ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగేలా ఆటోలను నిలుప వద్దని అవగాహన ను ఆర్టీ ఓ కలిగిస్తున్నారు. పట్టణం లో ట్రాఫిక్ కి అంతరాయం కలిగించే ప్రాంతాల గుర్తింపు చర్యల్లో భాగంగా మార్కాపురం అర్ టి ఓ సిబ్బంది తనిఖీలను ముమ్మర్షం చేశారు. రోడ్లపై దొబ్బుడు బండ్లు రోడ్లపైకి మోటారు సైకిళ్ల పార్కింగ్ తదితర అంశాలను పరిశీలించారు.

# విద్యాకమిటీ చైర్మన్గా కంఠ ఓబులేసు, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి..



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 8**

గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలోని గంజి భద్రయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం విద్యా కమిటీ ఎన్నికలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాని కొండ లక్ష్మీదేవి తెలిపారు ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో ఏకగ్రీవం అయ్యాయని. విద్యా కమిటీ చైర్మన్ గా కంఠ ఓబులేసు, వైస్ చైర్ పర్సన్ గా షేక్ పర్వీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ కడియం శేషగిరి, బొమ్మినేని వెంకటేశ్వర్లు, సయ్యద్ భాష, మండల కోఆప్షన్ మెంబర్ సయ్యద్ పీరాఖాన్, సయ్యద్ మియా, చిన్నవలి (డుమ్ము ), పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# గిద్దలూరు అర్బన్ రూరల్ సిఐలు బదిలీ




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 8**

గిద్దలూరు అర్బన్ సీఐ వై.వీ.సోమయ్య ఓల్డ్ గుంటూరు పి.యస్ కు బదిలీ అయ్యారు ఆయన స్థానంలో. అర్బన్ సీఐ గా కె సురేష్ గా నియమించారు గిద్దలూరు రూరల్ సీఐ దాసరి ప్రసాద్ గురజాలకు బదిలీకాగా ఆయన స్థానంలో కంభం సర్కిల్ నుండి జె రామకోటయ్య ను గిద్దలూరు రూరల్ సీఐ బదిలీ పై రానున్నారు.

# "భూమా" వధూ వరులకు "అన్నా" ఆశీర్వాదం

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 8**

గిద్దలూరు పట్టణ ప్రముఖ వైద్యులు, వైఎస్సార్సీపి నాయకులు డా. భూమా బాల నరసింహారెడ్డి,డా.వంగల అరుణ దంపతుల కుమారుని వివాహ మహోత్సవం తిరుమల క్షేత్రం శ్రీ దత్తాత్రేయ కల్యాణ మండపం లో వైభవంగా జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వధూవరులు అర్జున్ సింహారెడ్డి, మాధుర్య లను గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, అన్నా రాంబాబు,దుర్గాకుమారి దంపతులు ఆశీర్వదించి,అభినందించారు.




# విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు



**బాపట్ల పెన్ పవర్ ఆగస్టు 08**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రతి నెల హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో భాగంగా బాపట్ల మండలం చుండూరు పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం ఈ పరీక్షలు నిర్వహించారు.అనంతరం పిల్లలకు ఐరన్ టాబ్లెట్లు పంపిణీ చేశారు.ఏం ఎల్ హెచ్ పి విద్యా ఉపాధ్యాయులు జీ.సాంబయ్య పాల్గొన్నారు.

## ఘనంగా సన్నారెడ్డి నిరంజన్ కుమార్ రెడ్డి

# జన్మదిన వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 8**

కందుకూరు పరిసర ప్రాంతాల్లో చిరపరిచితులు, తమ సేవా కార్యక్రమాలతో ప్రజాభిమానం పొందిన కుటుంబం, సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ అధినేత సన్నారెడ్డి సురేష్ రెడ్డి కుటుంబం. సురేష్ రెడ్డి పెద్ద కుమారుడు సన్నారెడ్డి నిరంజన్ కుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానికి కోవూరు రోడ్డులో గల మానసిక వికలాంగుల కేంద్రం లో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సన్నారెడ్డి నిరంజన్ కుమార్ రెడ్డి, సన్నారెడ్డి మోహన్ కిశోర్ రెడ్డి ల మిత్రబృందం, మనోజ్, షబ్బీర్, ఘనంగా నిర్వహించారు.

# టీ దుకాణం ఘటనపై పోలీసులు సంపూర్ణ దర్యాప్తు జరపాలి

## -పొడపాటి చక్రి




**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 8:**

రాజకీయ ఒత్తిళ్లకు ఆస్కారం లేకుండా కందుకూరు పట్టణ పోలీసులు స్థానిక మునగల కృష్ణారెడ్డి అంకమ్మ తల్లి టీ దుకాణం దగ్గం సంఘటన పై సంపూర్ణ దర్యాప్తు జరపాలని కందుకూరు నియోజకవర్గ జై భారత్ నేషనల్ పార్టీ ఇంచార్జి పొడపాటి చక్రి డిమాండ్ చేశారు.ఇలాంటి చర్యలను ఉపేక్షిస్తే భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సంఘటనలు పునరావృతం అయ్యే అవకాశం ఉంటుందని చక్రి పేర్కొన్నారు. నేరస్తులకు కఠిన శిక్ష పడేలా చూడాలని చక్రి పోలీసులను కోరారు.

# అనుమతికి మించి పొగాకు పండించడం రైతుకు శ్రేయస్కరం కాదు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 8**

అనధికార బారన్ ల నిర్మాణం, పొగాకు బోర్డు అనుమతి కి మించి పంట పండించడం పొగాకు రైతు కు శ్రేయస్కరం కాదు అని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు అన్నారు. గురువారం పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ డా.అద్దంకి శ్రీధర్ బాబు కందుకూరు వేలం కేంద్రం 27 ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వారు వేలంను పరిశీలించారు. అనంతరం క్రొత్తగా నిర్మించిన పరిపాలన భవనాన్ని, ఆధునీకరించిన భవనాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో వారు మాట్లాడారు. రైతు సోదరులు అనధికార బారన్ ల నిర్మాణం చేపట్ట వద్దని, పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పొగాకు పండించాలి అని అన్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని అధిక ధరలకు పొలాలు, బారన్ లు కవులుకు తీసుకోవద్దని తెలిపారు. ప్రతి రైతు మోములో సంతోషాన్ని చూడడమే ఆయన లక్ష్యం అని తెలిపారు. పొగాకు



బోర్డు ఎప్పుడు రైతు ఉన్నతి కి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగాకు సెక్రటరీ దివి వేణుగోపాల్, రీజినల్ మేనేజర్ లక్ష్మణ



రావు, వేలం నిర్వహణ అధికారి రాజగోపాల్ రెడ్డి, రామాంజనేయులు రైతు నాయకులు,రైతులు , పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తిదాయకం



**బాపట్ల పెన్ పవర్ ఆగస్టు 08**

నూరేళ్ల భారత స్వాతంత్ర ఉద్యమంలో మహోన్నత చరిత్రలో క్విట్ ఇండియా ఉద్యమం మహోజ్వాల ఘట్టం అని ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట. వెంకటేశ్వర రెడ్డి అన్నారు.77వ భారత స్వాతంత్ర దినోత్సవాలు మాసో త్సవాల లో భాగంగా ఊరూరా జన విజ్ఞానం ఆధ్వర్యంలో బాపట్లలో మన దేశం, మన రాష్ట్రం , మన సమాజం కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ 200 ఏళ్ళు పరాయి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా 1857 సిపాయిల తిరుగుబాటు తో మొదలైంది. 1942 ఆగస్టు 8న క్విట్ ఇండియా ఉద్యమం పరాకాష్ట కు చేరింది. దేశవ్యాప్త ఆనాటి అన్ని రాష్ట్రాల్లో అన్ని ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమంలో నాయకులు , సామాన్య ప్రజలు పాల్గొన్నారు. ఆంధ్ర ప్రాంతం లో కొన్నిచోట్ల హింసాత్మక సంఘటనలు, రైలు పట్టాలు పీకవేత . లాంటి ఎన్నో ఆందోళనలు జరిగాయి అన్నారు. స్వాతంత్రం మా జన్మ హక్కు అని చాటండి ప్రసిద్ధ దేశభక్తి గీతం ఆలపించండి అని పిలుపునిచ్చారు. తెనాలి రైలు పట్టాలు పీకి వేత జరిగింది. అదేవిధంగా పద్మశ్రీ ఘంటసాల 1942 లో 20 ఏళ్ల యువకుడుగా గుడివాడ దగ్గర మోటూరు రైలు పట్టాల పీకి వేతలో పాల్గొన్నారు. ఈ సంఘటన కారణంగా 18 నెలలు పాటు జైలు జీవితం గడపటం ఒక చరిత్ర అని కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఘంటసాల దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో కోలా సుబ్బారావు, పద్మజ స్టడీ సెంటర్ కరస్పాండెంట్ కోలా సుబ్బారావు , ప్రిన్సిపాల్ పద్మజ, ఎస్ కే సుభాని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉలవపాడు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ నియామకం

**ఉలవపాడు పెన్ పవర్, ఆగస్టు 8**


కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచనతో, ఉలవపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి అభివృద్ధి సొసైటీ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీకి చైర్మన్ తో పాటు ఏడుగురు సభ్యులను నియమిస్తూ జిల్లా అధికారులు నుంచి ఆదేశాలు వచ్చాయి. కమిటీకి చైర్మన్ గా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, ప్రధమప్రాధా న్యత సభ్యులుగా గౌరవ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వ్యవహరిస్తారు. మిగతా సభ్యులుగా వర్ధినేని శ్రీనివాస్ (చాగొల్లు), డాక్టర్ బి.వి పవన్ (ఉలవపాడు), సన్నెబోయిన ప్రభావతి (ఉలవపాడు), జి.హరీష్ (మెడికల్ ఆఫీసర్), ఎన్. విజయ (ఎంపీడీవో), బి.విజయమ్మ (పంచాయతీ కార్యదర్శి) ఉంటారు. ఐదేళ్లపాటు వీరు పదవుల్లో కొనసాగుతారు.



**ఎమ్మెల్యేను కలిసిన సభ్యులు...:** కమిటీ సభ్యులు వర్ధినేని శ్రీనివాస్, డాక్టర్ పవన్ తోపాటు మెడికల్ ఆఫీసర్ హరీష్ లు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, సత్వర వైద్య సేవలు అందేలా కమిటీ సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు సహాయ సహకారాలతో ఆసుపత్రి అభివృద్ధికి కృషిచేస్తామని సభ్యులు తెలిపారు.

## కర్లపాలెం మండలంలో పేరెంట్స్ కమిటీ

# ఎన్నికలు విజయవంతం



**కర్లపాలెం పెన్ పవర్ ఆగస్టు 08**

కర్లపాలెం మండలంలో పేరెంట్స్ కమిటీ ఎన్నికలు విజయవంతం అయ్యాయి.గురువారం మండల వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటి ఎన్నికలు నిర్వహించారు. ఎం.వి. రాజు పాలెం జెడ్.పి.హై స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా పులుగు రాంబాబు రెడ్డి (అగ్గి రాముడు) ఏకగ్రీవంగా ఎన్నికవగా వైస్ ఛైర్మన్ గా షేక్.బాజీ బాజీ ఎన్నికయ్యారు. గణపవరం జెడ్.పి.హై స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ నంబూరి నాగేంద్రమ్మ ఎన్నికవగా వైస్ ఛైర్మన్ గా కనేటి వెంకట శివరావు ఎన్నికయ్యారు. ప్యార్లీ జడ్.పి.టి.సి. పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా దాసరి రత్నం రాజు, వైస్ ఛైర్మన్ గా పిట్టు అంజమ్మ ఎన్నికయ్యారు. కర్లపాలెం జెడ్.పి.ఎచ్.ఎస్. స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా సయ్యద్ షబీనా ఎన్నికవగా వైస్ ఛైర్మన్ గా పొన్నాల వెంకటనారాయణ ఎన్నికయ్యారు. పెద్దగొల్ల పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా కొండురి సుస్మిత ఎన్నికవగా వైస్ ఛైర్మన్ గా కర్రి కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. చింతాయపాలెం జెడ్పీ హై స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా కాగిత సురేఖ ఎన్నికవగా వైస్ చైర్మన్ గా చీరాల నాగలక్ష్మి ఎన్నికయ్యారు. యాజలి జెడ్పీ హై స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా నర్రా వెంకటేశ్వర్లు ఎన్నికవగా వైస్ చైర్మన్ గాలి. సౌందర్య ఎన్నికయ్యారు. యేట్ర వారి పాలెం ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా ఓటికుండ కొండమ్మ ఎన్నికవగా, వైస్ చైర్మన్ గా వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. నర్రా వారి పాలెం పంచాయతీ మర్రికట్టవ ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా దోంతిన గోపీ ఎన్నికవగా, వైస్ చైర్మన్ గా నర్రా వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. నర్రావారి పాలెం ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా గున్నం ప్యార్లియ్య, ఎన్నికవగా వైస్ చైర్మన్ గా నక్కల వెంకటసుబ్బమ్మ ఎన్నికయ్యారు. సమ్మెట వారి పాలెం ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా పిట్టు జోస్నా ఎన్నికవగా వైస్ చైర్మన్ గా పిట్టు అంకమ్మ ఎన్నికయ్యారు. పెద్ద గొల్ల పాలెం, రెడ్ క్రాస్ కాలనీ ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా పొన్నం పార్వతి ఎన్నికవగా వైస్ చైర్మన్ గా కొనేటి నాగేంద్ర ఎన్నికయ్యారు. తుమ్మలపల్లి ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా నర్రా బ్రహ్మయ్య ఎన్నికవగా వైస్ చైర్మన్ గా కొమట్ల వెంకట లలిత ఎన్నికయ్యారు. యాజలి ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా దామర్ల అనూషా ఎన్నికవగా కొట్లురి రమేష్ బాబు ఎన్నికయ్యారు. నల్లమోతు వారి పాలెం ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా చలంచర్ల స్వాతి ఎన్నికవగా వైస్ చైర్మన్ గా తలపల వెంకటేష్ ఎన్నికయ్యారు. చింతాయపాలెం ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా కాగిత శేఖర్ బాబు ఎన్నికవగా వైస్ చైర్మన్ గా షేక్ నషిమా ఎన్నికయ్యారు. కర్లపాలెం లో బంగారు రెడ్డి పాలెం ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా ఆట్ల విజయ్ కృష్ణ రెడ్డి ఎన్నికయ్యారు. బుద్ధాం ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గా నర్రా జ్యోతి ఎన్నికవగా వైస్ చైర్మన్ గా తలపల శిరీష ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు నూతన కమిటి సభ్యులను అభినందించారు.

## బృందావనం వాసికి డాక్టరేట్ ప్రధానం



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 8**

పట్టణంలోని బృందావనానికి చెందిన శ్రీలం అమర్నాథ్ కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. డాక్టర్ హసన్ గైడెన్స్ నందు ఆటిట్యూడ్ ఆఫ్ టీచర్స్ టువర్డ్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ఇన్ ప్రైమరీ స్కూల్స్ ఆఫ్ ప్రకాశం డిస్ట్రిక్ట్ ఆంధ్ర ప్రదేశ్ అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించినందుకు అమర్నాథ్ కు గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టరేట్ అందజేశారు. ఈ సందర్భంగా గైడ్ హసన్ కు కృతజ్ఞతలు తెలిపారు డాక్టరేట్ అవార్డు పొందిన అమర్నాథ్ కు మలినేని లక్ష్మయ్య, దివి రమేష్, శివకుమార్, అనూష, బసవ శంకర్, మిత్రులు తదితరులు అభినందనలు తెలిపారు.

## విద్యా కమిటీలు బాధ్యతగా పనిచేయాలి

### రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 8**

విద్యా కమిటీలు బాధ్యతగా పని చేసి విద్యాభివృద్ధికి తోటపడాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గుండుపూడి భాస్కర్ కోరారు గురువారం నాడు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి గునుపూడి భాస్కర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధితోనే సమాజాభివృద్ధి ఆశించడం మేరకు జరుగుతుందని నగ్న సత్యాన్ని అందరూ గమనించాలన్నారు అక్షరం అక్షరం లోనే అభివృద్ధి దాగి ఉందని విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు అలాగే పాఠశాల విద్యా కమిటీ చైర్మన్గా వెలిశెట్టి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ గా తాళ్లూరి అత్తయ్యలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, వారిని భాస్కర్ ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## యూ.టి.ఎఫ్ ఆధ్వర్యంలో జరుగు రక్తదాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### మండల ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 08**

ఏపీయూటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ శనివారం జరుగు రక్తదాన కార్యక్రమాన్ని జయ ప్రదం చేయండని మండల ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు గురువారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఏపీయుటిఎఫ్) ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యుటిఎఫ్, గుడ్లూరు మండల శాఖ మరియు రోటరీ క్లబ్, కావలి సంయుక్తంగా యు.టి.ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం అయిన ఆగస్టు 10వ తేదీ శనివారం గుడ్లూరు నందు రక్తదాన శిబిరం నిర్వహించ బడునన్నారు. కావున సామాజిక చైతన్యం కలిగిన ఉత్సాహవంతులైన యువకులు పెద్ద సంఖ్యలో రక్తదాన కార్యక్రమంలో పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రమేష్ బాబు అన్నారు. రక్తదానం చేయవలసిన దాతలు 9000804321, 9491315864 నెంబర్లకు ఫోన్ చేసి తమ పేరును నమోదు చేసుకోగలరని మండల యూటీఎఫ్ నాయకులు కోరారు.

# దొనకొండలో ముగిసిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసి )ఎన్నికలు





**దొనకొండ, 10 పవర్ ఆగస్టు 8**

దొనకొండ లో ప్రశాంతంగా ముగిసిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసి )ఎన్నికలు పలుచోట్ల చిన్నచిన్న లోపాలతో ఏడు స్కూల్స్ లలో నిదానంగా కోరం లేక ఎన్నిక కావడం జరిగింది. మిగిలిన స్కూల్స్ ఏకగ్రీవంగా చైర్మన్ లను ఉప చైర్మన్ లను ఎన్నుకోవడం జరిగింది.

ప్రకాశం జిల్లా మండల వ్యాప్తంగా స్కూల్ మేనేజ్ మెంట్ ఎన్నికలు మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాల లో ప్రశాంతగా జరిగాయి70 స్కూల్ మానేజ్మెంట్ ఎన్నికలకు జరగవలసి ఉండగా 63 స్కూల్స్ నందు ఏకగ్రీవంగా మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఎన్నుకోవడం జరిగింది. 2, హై స్కూల్ తెల్లబాడు, మల్లంపేట స్కూల్స్ నందు కోరం లేక నిదానంగా ఎన్నుకోవడం జరుగుతుంది , 5 ప్రైమరీ స్కూల్స్ లో చిన్న చిన్న లోపాలతో నిదానంగా ఎన్నుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ 1,ఎం సాంబశివరావు, ఎంఈఓ 2 అమీర్ హాజరయ్ ఇబ్బందులు లేకుండా సజావుగా సాగించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రకాశం జిల్లా దొనకొండ మండలం అన్ని ప్రభుత్వం పాఠశాలలతో పాటు అన్ని హై స్కూల్స్, యూపీ మరియు ప్రాథమిక పాఠశాలలో మొత్తం70 పాఠశాలల్లో ఉదయం ఎస్ఎంసి ఎన్నికలు దాదాపుగా సజావుగా జరిగాయి . ఈ సందర్భంగా దొనకొండ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలు జరగడానికి దానికి కావలసిన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఆయా ఉపాధ్యాయులకు తెలిపారు. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతి తరగతికి సభ్యులు హాజరైన తర్వాత అందులో నుంచి ప్రతి తరగతికి ముగ్గురు మెంబర్లను మొదట ఎంపిక చేసుకొని ఆ తర్వాత మొత్తం పాఠశాలలోని అన్ని తరగతుల మెంబర్లు అందరూ కలిసి వాళ్లలో నుండి ఒకరిని చైర్మన్గా మరొకరిని వైస్ చైర్మన్ గా ఎంపిక చేసుకోవాడం జరిగింది. అనంతరం శాలువా కప్పి సన్మానించడం జరిగింది దొనకొండ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ మేనేజ్ మెంట్ లో 24ఎన్నికైనారు వారిలో ఇద్దరినీ చైర్మన్గా పి భూలక్ష్మి, వైస్ చైర్మన్ బాలయ్యను, సభ్యులు ఎన్నిక కాగా కేజీబీవీ విద్యాలయం నందు కుర్ర నాశరయ్యను చైర్మన్గా,,,, ఉప చైర్మన్గా బి కవిత, ను ఎన్నుకోవడం జరిగింది అనంతరం ప్రమాణ స్వీకారం.

## ఓణీల బహుకరణ వేడుకలో పాల్గొన్న డా.గొట్టిపాటి లక్ష్మీ - డా.కడియాల లలిత్ సాగర్ దంపతులు



**కురిచేడు, పెన్ పవర్ ఆగస్టు 8**

కురిచేడు మండలం, గంగదొనకొండ గ్రామం లో టిడిపి నాయకులు వరికూటి రమేష్ - ధనలక్ష్మి కుమార్తె చి,, శివపార్వతి ఓణీల బహుకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా,గొట్టిపాటి లక్ష్మీ ,డాక్టర్ కడియాల లలిత్ సాగర్జ దంపతులు.. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ,కురిచేడు మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గుంటూరు -తిరుపతి రైళ్లకు ఆదనపు బోగీలు

### భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని

### గుంటూరు డివిజన్ అధికారులు

### శుక్రవారం నుండి అమలు




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 8**

గుంటూరు -తిరుపతి '17261 తిరుపతి -గుంటూరు 17262 రైళ్లకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని గుంటూరు డివిజన్ రైల్వే అధికారులు మరో రెండు జనరల్ బోగీల వేసి నడుపుతున్నారని గిద్దలూరు సీనియర్ కమర్షియల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ రైళ్లను శుక్రవారం నుండి బోగీలు వేసి నడుపుతున్నారన్నారు తిరుపతి -గుంటూరు 'గుంటూరు-తిరుపతి ఈ రెండు రైళ్లు ప్రయాణికుల కు అనువుగాఉన్నాయని దాంతో అదనపు బోగీల ఆవశ్యకతను రైల్వే శాఖ అధికారులు గుర్తించి అదనపు బోగీలను అటాచ్ చేస్తున్నారని ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు సాధారణ భక్తుల ప్రయాణానికి అనువుగా జనరల్ బోగీలను అటాచ్ చేస్తున్నారన్నారు.

## సజావుగా సాగిన విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికలు

### 60 చైర్మన్లు, 60 మంది వైస్ చైర్మన్లు ఎన్నిక.

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 08**

మండలం పరిధిలో ఉన్న 60 పాఠశాలలో గురువారం నిర్వహించిన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు సజావుగా సాగాయని మండల విద్యా అధికారి-2 గోవర్ధన్ తెలిపారు. ఎటువంటి అవాంతరాలకు, వివాదాలకు తావులేకుండా ముందుగానే పోలీసుల సహాయం తీసుకోవడంతో అన్నిచోట్ల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల గురుంచి తీసుకొనవలసిన చర్యలగురించి ఎంఇఓ గోవర్ధన్ ప్రధానోపాధ్యాయులకు, సిబ్బందికి ముందుగానే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఇఓ-2 గోవర్ధన్ మాట్లాడుతూ మండలం పరిధిలో గల మొత్తం ప్రైమరీ స్కూల్స్ లో 531 సభ్యులు, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ లో 188 సభ్యులు, హైస్కూల్స్ లో 109 మంది సభ్యుల చొప్పున మొత్తం 824 మంది సభ్యులు ఎన్నికయ్యారన్నారు. అంతేకాకుండా 60 మంది చైర్మన్ లు, 60 మంది వైస్ చైర్మన్ లు ఎన్నిక కాబడ్డారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 8**

గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ రేషన్ దుకాణదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని భట్టిప్రోలు మండల అసోసియేషన్ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక బౌద్ధ స్తూపం ఆవరణలో జరిగిన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ దుకాణ డీలర్లు రాష్ట్ర ముఖ్యమంత గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ హయాంలో పలు ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఇటీవల తెలుగు దేశం కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్లను ఆదుకుంటుందని ముఖ్యమంత్రి మాట ఇవ్వడం పట్ల వారు ఆనంద వ్యక్తం చేశారు. ఏం డి ఏం వాహనాలను రద్దు చేస్తామని,రేషన్ డీలర్లకు కమిషన్ పెంచి వారి ఆదుకుంటామని ప్రభుత్వం తెలియపరచడంతో సంతోషం వ్యక్తం చేస్తూ నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ తదితర నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి నన్నే పాముల ఆనందరావు, కోశాధికారి పోలన వెంకటరమణ,డీలర్లు రాంప్రసాద్,రాంబాబు, కోనేటిపురం వెంకటేశ్వరరావు,శేఖర్ సత్యనారాయణ, నరసింహారావు కరుణామయుడు, నీలా అర్జున్ రావు, ఏసు పాదం,ప్రకాష్ నాయక్,రామచంద్ర రావు,డేవిడ్ రాజు, రాము,వీరేష్,పొట్టేటి నాగేశ్వరరావు, వివినరసింహారావు, సుబ్బారావు,ఎస్ ఎల్ నారాయణ, నాంచారయ్య మురాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ సామాజిక సేవలు ప్రశంసనీయం

### చీరాల మాజీ శాసన సభ్యులు కరణంబలరామకృష్ణమూర్తి

**చీరాల, ఆగస్టు 08,పెన్ పవర్**

చీరాల ఎన్.ఆర్. అండ్ పి.ఎం. హైస్కూల్ వాకర్స్ అసో సియేషన్ సామాజిక సేవలు ప్ర శంసనీయమని, చీరాల మాజీ శాసన సభ్యులు కరణం బలరా మ కృష్ణమూర్తి అన్నారు. వాక ర్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో, నిరంతరం చేపడుతున్న సామా జిక సేవాకార్యక్రమాలలో భాగం గా, గురువారం జరిగిన సేవా కా ర్యక్రమాలలో, ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే కరణం బలరా మ్, గౌరవ అతిధిగా మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు పాల్గొన్నారు.వాకర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో, అసోసియే షన్ సభ్యులు చక్కా చెన్ననారా యణ పెళ్లి రోజు సందర్భంగా, హైస్కూల్ గ్రౌండ్ నందు,గొడవర్తి వారివీధిలో రామాలయంలో, ఇనుప బీరువాకు రూ.8 వేలు, శ్రీకృష్ణ గోశాల ప్రెసిడెంట్ దేవకి సుబ్బారావుకి గోవుల ఆహార నిమిత్తం రూ.5 వేలు, చీరాల, పేరాల దీనజన అన్నదాన సేవా సంఘానికి, మాజీ శాసనసభ్య లు కరణం బలరామ కృష్ణమూ ర్తి చేతుల మీదుగా ఒకబియ్యం బస్తా అందజేశారు.ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే కరణం బలరామ్ మాట్లాడుతూ, ఆరో గ్యం కొరకు వాకింగ్, వ్యాయా మం చేస్తూ, అనేక సేవా కార్యక్ర మాలు చేయడం ప్రశంసనీయ



మనిఅసోసియేషన్ వారిని అభి నందించారు. కార్యక్రమంలో అ సోసియేషన్ అధ్యక్షులు పోలు దాసు రామకృష్ణ, సెక్రటరి చారు గుళ్ళ గురుప్రసాద్, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, సుదాకరరావు, దేవకి సుబ్బారా వు,పూర్ణచంద్రరావు,శేషసాయి, చెన్న నారాయణ, శ్రీనివాసరా వు, బ్రహ్మానందం, రమేష్, సు బ్బారావు, నరసింహారావు, వాకింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘ బాపట్ల జిల్లా ప్రధమ మహాసభలను జయప్రదం చేయండి



**చీరాల, ఆగస్టు 08,పెన్ పవర్:**

గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం, బాపట్ల జిల్లా ప్రధమ మహాసభలను జయప్రదం చే యాలని, ఆ సంఘ రాష్ట్ర కార్య దర్శి కిలారి పెద్దబ్బాయి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తోట తిరుప తిరావు లు కోరారు. సంఘం ఆ ధ్వర్యంలో, చీరాలలోని ప్రజా సంఘాల ఆఫీసు నందు, జిల్లా ప్రధమ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగిం ది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బా యి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తోట తిరుపతిరావులు మాట్లా డుతూ, ఈనెల 11, 12 వ తేదీ లలో, చీరాలలోని అంబేద్కర్ భవనంలో, బాపట్ల జిల్లా ప్రధ మ మహాసభలు జరుగునున్నా యని, ఈ సభలలో జిల్లాలోని గొర్రెల కాపర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని, జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలలో గొ ర్రెల, మేకల పెంపకం దారులు ఎదుర్కొనే సమస్యలపై చర్చిం చి, కార్యాచరణ రూపొందించ నున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు, గొర్రెల మేకల పెంపకం వృత్తిపై, ఆధా రపడి బతుకుతున్నాయని, వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న దని, ప్రభుత్వానికి వందలాది కోట్ల రూపాయలు, ఈ వృత్తి నుండి ఆదాయం వస్తున్నా, ఏ ప్రభుత్వం వచ్చినా, పెంపకం దారుల సంక్షేమానికి, నిధులు కేటాయింపులు తగినంతగా కేటాయించక పోవడం వలన, వృత్తి దార్లు అనేక ఇబ్బందుల కు గురవుతున్నారని అన్నారు. వర్షాలు సీజన్ ప్రారంభం అయి నందున,అన్ని గ్రామాలలో మూ తి జబ్బులు, కాలు కుంటు వ్యా ధులు ప్రబలుతున్నాయని,వీటి నివారణ కోసం అన్ని పశువుల హాస్పిటల్స్లో, తగినన్ని మం దులు అందుబాటులో ఉంచి, వైద్యసౌకర్యం అందించి, జీవా లను కాపాడాలని ఆయన కోరా రు. ప్రధానంగా మేత, నీళ్లు, వై ద్యం,ఇన్సూరెన్స్, రుణాలు త దితర సమస్యలు ఉన్నాయని, వీటిని పరిష్కరించడం ద్వారా నే, వృత్తి మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని, ప్రభు త్వం వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమ కోసం, రాబోయే బడ్జె ట్లో 10వేల కోట్లు నిధులు కేటా యించాలని, రాష్ట్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. అలాగే 50 సంవత్సరాలకే పెన్షన్ సౌక ర్యం కల్పించాలని, 90 శాతం సబ్సిడీతో షెడ్లు ఏర్పాటు చే యాలని, 50 శాతం సబ్సిడీతో రుణాలు ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా నాయకులు బుర్రీ ఆంజనే యులు, వడ్లమూడి వెంకటేశ్వ ర్లు, మల్లవరపు వెంకటేశ్వర్లు, గవిని వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## కొనకనమిట్ల మండలంలో ప్రశాంతంగా ముగిసిన పాఠశాల ఎన్నికలు


### 71 పాఠశాలలలో ఎన్నికలు ఏకగ్రీవం 1కోరం లేక 7 పాఠశాలల ఎన్నికలు వాయిదా

**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 8**

కొనకనమిట్ల మండలంలో పాఠశాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసినట్లు మండల విద్యాశాఖ అధికారి డాంగే షరీఫ్ తెలిపారు.మండలం మొత్తం మీద 78 పాఠశాలలు ఉన్నట్లు ఆయన తెలియజేశారు.78 పాఠశాలలకు గాను 71 పాఠశాలలో ఎన్నికలు ఏకగ్రీవంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు విద్యాశాఖ అధికారి తెలిపారు.మండలంలో 7 పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు సమయానికి రాలేకపోవడంతో కోరం లేక వాయిదా వేసినట్లు విద్యాశాఖ అధికారి తెలియజేశారు. ఏడు పాఠశాలలకు గాను వద్దిమడుగు ఎంపీయుపి, పేరారెడ్డిపల్లి ఎంపీయుపి, చేరెడ్డివారి పల్లి ఎంపీ యుపి, చౌటపల్లి ఎంపీపీ ఎస్, నాగంపల్లి ఏఏ, చింతగుంట హెచ్.ఓ,చింతకుంట ఏ ఏ పాఠశాలలో ఎన్నికలు వాయిదా వేసినట్లు విద్యాశాఖ అధికారి డాంగే షరీఫ్ మీడియాకి తెలియజేశారు. ఎన్నికలు జరిగిన 71 పాఠశాలలకు గాను 988 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు విద్యాశాఖ అధికారి డాంగే షరీఫ్ తెలియచేశారు.

## పాఠశాలలో ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు

### హెచ్ఎం భాస్కర్ నాయుడు





**పెన్ పవర్, కంభం ఆగస్టు 8**

కంభం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎన్ఆర్) లో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారు. స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ గా మాదాసు జ్యోతి వైస్ చైర్మన్ గా గొట్టెముక్కుల. పావని ఏకగ్రీవంగా అందరి ఆమోదంతో ఎన్నుకోవడం జరిగినది. ఎన్నిక అనంతరము గ్రామ సర్పంచ్ సుభద్రమ్మ మాజీ సర్పంచి వీరమ్మ గ్రామంలోని పెద్దలు తొలి సమావేశానికి హాజరై పాఠశాల సమగ్ర అభివృద్ధి నిర్వహణపై సలహాలు,సూచనలు అభిప్రాయాలను తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ భాస్కర్ నాయుడు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెద్దగుడిపాడు ఎస్సీ కాలనీ ముగిసిన విద్యా కమిటీ ఎన్నిక



**దొనకొండ , పెన్ పవర్ ఆగస్టు 8**

పెద్ద గుడిపాడు ఎస్సీ కాలనీ విద్యా కమిటీ చైర్మన్గా ఎన్నుకోవడం జరిగినది. చైర్మన్ బక్క బాబు వైస్ చైర్మన్ మీనిగా నాగ రోజా, ఎంపీటీసీ శీను ,పి రామలింగయ్య ,డి కాంతరావు ,జి గురవయ్య, బి ప్రభుదాస్ వెంకటేశ్వర్లు సలాం మరియు సంఘ పెద్దలు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో చైర్మన్గా ఎన్నుకోవడం జరిగినది

## నూతన కమిటీ ఎన్నిక చైర్మన్ గా ఉప్పలదిన్నే గోపీనాథ్



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 8 :**

పాఠశాల అభివృద్ధికి కావలసిన వసతులు సమకూర్చటంలో శక్తి వంచన లేకుండా పనిచేస్తానని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గోపీనాథ్ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీనివాస కాలనీలో పురపాలక సంఘ ఎస్ ఎన్ పి ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగిన అభివృద్ధి కమిటీ ఎన్నికలలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షరాలుగా కత్తులు వెంకటేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టుగా ఎన్నికల పరిశీలకులు రమేష్ బాబు ప్రకటించి నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ ఉప్పలదిన్నే గోపీనాథ్ మాట్లాడుతూ పిల్లలకు అందవలసిన పోషక ఆహార పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రత్యేక నమూనా పాఠశాలగా అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని ప్రకటించారు. నూతన కమిటీ సభ్యులుగా ఈ కోటమ్మ, కే భవాని, సాయిబాబు, ఏ బాలసుందరి, చల్లా దుర్గ, వై మేరీ, సోలోమాను, పి గోపి, చల్లా రాములమ్మ ఎంపికైనట్లుగా ఎన్నికైన అధికారి ప్రకటించారు. నూతన కమిటీ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం రేవతి అభినందనలు తెలిపారు.